


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 26 మార్చి 2025 13 పేజీలు

# పట్టు తప్పితే పరలోకానికే..!!

## - నెలల తరబడి కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు

## - అధికారుల నిర్లక్ష్యమా....? లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా ...?

**సూర్య, వీణవంక**

అధికారుల నిర్లక్ష్యం, జాప్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ చర్యలతో స్థానికులు, విద్యార్థులు నానా తంటాలు పడుతున్నారు. జమ్మికుంట - కరీంనగర్ ప్రధాన రహదారి నర్సింగాపూర్ టు వీణవంక వరకు రెండు కిలోమీటర్లు ఉండే 4 వరుసల ప్రధాన రహదారి విస్తరణ పనులు ఒక నెల కాదు...రెండు నెలలు కాదు... సుమారు రెండు సంవత్సరాల కిందట ప్రారంభించారు. రోడ్డుని తవ్వి కంకర వేశారు. మధ్యలో విభాగిని ఏర్పాటు చేశారు. ఈ పనులు నత్తనడకన సాగుతున్నందున తవ్విన రోడ్డుతో ప్రయాణికులు, పట్టణ వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం



టున్నారు. పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ప్రధాన రహదారి సుమారు 29 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పని నత్తనడకగా సాగుతుంది. ఏ క్షణాన ఏం జరుగుతదో అని వాహనదారులు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ రోడ్లపై నుండి ప్రయా ణం కొనసాగిస్తే మా పరిస్థితి ఏంటని వాహనదారులు వాపో తున్నారు. కాగా జమ్మికుంటకు వెళ్లాలంటే ఆటో డ్రైవర్లు భయప డుతున్నారు. రోజుకు 200 నుంచి 300 రూపాయలు సంపాదించే ఆటో (మిగతా 2లో)



### యాసంగి ధాన్యం కొనుగోళ్లకు

# ప్రణాళిక సిద్ధం చేయాలి

## - కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు సమకూర్చాలి

## - రైతులకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కొనుగోళ్ల కమిటీ సభ్యులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ధాన్యం పూర్తిగా పరిపక్వతకు వచ్చిన తర్వాతనే హార్వెస్ట్ చేసేలా రైతులకు, హార్వెస్టింగ్ మిషన్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కోతలకు సంబంధించి రెవెన్యూ గ్రామాల వారీగా నిర్దిష్ట ప్రణాళిక ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమను కొలిచే యంత్రాలు, గన్ని సంచులు, తార్పాలీన్ కవర్లు వంటివి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పుడు ఉన్న ప్యాడి క్లీనర్ లతో పాటు మరో 15 ప్యాడి క్లీనర్ లను కొనుగోలు చేయాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా (మిగతా 2లో)

### నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు

# వేగవతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
- బీర్పూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ గ్రౌండింగ్ పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసుకోవాలి



**సూర్య, బీర్పూర్**

నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులువేగవతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోనీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న గ్రామాలలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పర్యటించారు. మంగళవారం రోజున బీర్ పూర్ మండల కేంద్రంలోని పీ.హెచ్.సీ హెల్త్ సబ్ సెంటర్, చిత్రవేణి గూడెం గ్రామంలో ఇదిరమ్మ ఇండ్లు, తాళ్ళ ధర్మారం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ,కొల్వా యి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పలు నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.బీర్ పూర్ మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ తాళ్ల ధర్మారం గ్రామంలో 20 లక్షల వ్యయంతో సబ్ సెంటర్ కొల్వాయి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు నిర్మాణ దశలో ఉన్న పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. తాళ్ల ధర్మారంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను ఏప్రిల్ నెల చివరి వరకు పూర్తి చేయాలని అన్నారు. కొల్వాయి గ్రామం సబ్ సెంటర్ పనులను 20 రోజుల్లో లోపు పూర్తిచేయాలని లక్ష్మీదేవి పల్లిలోని గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను ఏప్రిల్ నెల చివరి నాటికి నిర్మాణం పూర్తిచే యాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ (మిగతా 2లో)

# నింగి వైపు నిఘా నేత్రాలు..

## - మరి నేరాల నియంత్రణ ఎలా ?

**సూర్య - పెద్దపల్లి రూరల్**

గత కొన్ని రోజులుగా మండలంలోని దేవునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మారాయి. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడంలో చూపించిన చొరవ ఆర్భాటం... వాటి నిర్వహణలో చూపించలేకపోయారు. దీంతో అవి క్రమక్రమంగా నిరుపయోగంగా, అలంకారప్రాయంగా మారాయి. పోలీస్ అధికారులు సీసీ కెమెరాల ఫుటేజ్ ను పరిశీలించి ఎన్నో కేసులు చేదించిన (మిగతా 2లో)



### ప్రజలకు అందుబాటులో ఉండి

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**సూర్య కోనరావుపేట**

- రౌడీ షీటర్స్ హిస్టరీ పై ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి
- కోనరావుపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

2లో



## శ్రీ రాములోరి కల్యాణం వైభవంగా నిర్వహించాలి

### - వేములవాడ ఆర్డీఓ రాజేశ్వరరావు

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో మార్చి 30నుండి ఏప్రిల్ 06 వరకు 8 రోజుల పాటు ఉగాది, శ్రీరామనవరాత్రోత్సవములు వైభవంగా నిర్వహించుటకు మంగళవారం ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ యందు వేములవాడ రెవెన్యూ అధికారి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు, సంబంధిత ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని గౌరవ ఆర్డిఓ అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో



ఆలయ ఈవో కె వినోద్ మాట్లాడుతూ రామనవమికి వచ్చు భక్తులకు మంచినీటి సరఫరా క్యూ లైన్‌లో ఏర్పాటు, పారిశుధ్యపు పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు నిర్వహించబడునని తెలియజేశారు. వేసవికాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ వారిని కోరారు. అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అరటి పండ్లు, అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. మహాశివరాత్రి జాతర ఏ విధంగానైతే అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేశారో, అదేవిధంగా శ్రీరామనవమి రోజున కల్యాణ మహోత్సవం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ఆర్డీవో సమావేశమునకు హాజరైన వివిధ శాఖల అధికారులను కోరారు.

## ఆన్లైన్, ఐ పి ఎల్ బెట్టింగ్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

### - చందుర్తి సి.ఐ. జి. వెంకటేశ్వర్లు

**సూర్య చందుర్తి**

క్రికెట్ బెట్టింగ్‌లు చేసి డబ్బులు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులకులోనై ఎలాంటి అనర్థాలకు పాల్పడవద్దని చందుర్తి సిఐ జి.వెంకటేశ్వర్లు యువతకు పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోఅయన మాట్లాడుతూ దేశంలో ధనాధన్ ఆటగా పేరొందిన ఐపియల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యువత గెలుపు ఓటములుపై పందాలు కాయవద్దని అన్నారు. అలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవలి కాలంలో తేలికగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువకులు ఆన్ లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్‌లు చేస్తూ నష్టపోయి వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు




పాల్పడుతూ తమ జీతాలను అర్థాంతరంగా చాలించడమే కాకుండా తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారని అన్నారు. ఐసీసీ నిర్వహించేది క్రికెట్ ఆటే కానీ బెట్టింగ్ తిమింగలాలకు అది ఫక్తు వ్యాపారం. పెద్దచేప రూపంలో చిన్న చేపలను మింగే ఆట. దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఐపియల్ సీజన్ నడుస్తున్న పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే తక్షణమే స్పందించండి. అంటిపెట్టుకుని ఉండండి. లేదంటే డబ్బు తోపాటు ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. అలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే ఎవరు తీర్చలేని లోటవుతుంధని తెలిపారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సిఐ వెంకటేశ్వర్లు కోరారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి...

### - బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ఆశా వర్కర్లతో కలిసి విలేకరుల మంగళవారం సమావేశం ఏర్పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ హైదరాబాదు పర్యటనకు వెళ్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేయడం సరికాదని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్మా



ట్లాడుతూ.. తమ సేవలను, కష్టాలను గుర్తించి స్థిర వేతనం చెల్లించాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన ఆశాలకు పదోన్నతి కల్పించాలని గౌరవ వేతనంగా 18,000 ఇవ్వాలని కోరారు. స్థానికంగా రోగికి మొట్టమొదట అందుబాటులో ఉంటూ వారికి రాత్రి పగలు అని తేడాలేకుండా కష్టపడి సేవలందించిన ఘనత ఆశాలకే దక్కుతుంది అని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వారి సేవలు గుర్తించి వారి డిమాండ్లకు అమలు చేయాలని ఒకవేళ చేయకపోతే బహుజన సమాజ్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల వీర్నపల్లి మండల అధ్యక్షురాలు గొర్రె స్వప్న, నవత, ప్రేమలత, సావిత్రి, జమున, సరిత, లంక రాజయ్య, రాజమల్లయ్య, పోచయ్య, మల్లయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డకు నవోదయం...

**- గర్జనపల్లి తండా పాఠశాల నుండి నవోదయకు ఎంపిక**

**- అభినందించిన మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం నవోదయ పరీక్ష ఫలితాల్లో మారుమూల గర్జనపల్లి తండా పాఠశాల విద్యార్థిని శ్రీనిత రాథోడ్ 6వ తరగతికి ఎంపిక అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి జాదవ్ మంగళవారం తెలిపారు. శ్రీనిత తండ్రి గణపతి ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లగా, తల్లి లలిత ఇంటి వద్ద వ్యవసాయ పనులు చేస్తూ కూతుర్ని చదివిస్తుందని అన్నారు. కాగా ఉపాధ్యాయుల కృషి వల్లే తమ కూతురికి సీటు లభించిందని తల్లి లలిత తెలిపింది. శ్రీనితను మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయులు కావేరి, రజిత దేవి, సుమలత, వినీత, విద్యా కమిటీ చైర్మన్ లావణ్య, తల్లిదండ్రులు అభినందించారు.

## ఆశా వర్కర్ల నిరసన

**సూర్యముస్తాబాద్**



ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తూ ముస్తాబాద్ మండలం ఆశా వర్కర్లు రాజీవ్ గాంధీ ప్రధాన చౌరస్తా లో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఆశా వర్కర్ల అధ్యక్షురాలు బాదవేణి మంజుల మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ ఆశాలపై వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. ఆశ వర్కర్లు హక్కుల కోసం సోమవారం హైదరాబాద్ వెళ్ళిన మహిళలని చూడకుండా అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించి, అర్ధరాత్రి అరెస్టులు చేయడం అత్యంత కరకశంగా వివరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో పెద్దాపురం ఎమ్మెల్యే చిన్న రాజప్ప

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని (ఆంధ్రప్రదేశ్) పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అర్చక స్వాములు వేద పండితులు ముందుగా స్వాగతం పలికారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంతాచార్యులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## పి.హెచ్.సిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**సూర్య తంగళ్ళపల్లి**



జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించి అన్ని కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. తంగళ్ళపల్లి వైద్యాధికారి డా.ఆఫీజాను కావలిసిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

## 28న అగ్రహారం హనుమాన్ ఆలయ హుండీల లెక్కింపు

**సూర్య, వేములవాడ**

వేములవాడ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపును మార్చి 28వ రోజున 10-00 గంటలకు నిర్వహించనున్నట్లు కార్య నిర్వహానాధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి హుండీల లెక్కింపు దేవాదాయ శాఖ, జగిత్యాల డివిజన్ పరిశీలకులు, వ్యవస్థాపక కుటుంబసభ్యుల పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో హుండీలు లెక్కించబడునని పేర్కొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వేతనం ఇవ్వాలి

**- సీపీఎం పార్టి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీపీఎం పార్టి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ మంగళవారం అన్నారు. వీర్నపల్లి మండలం తెలంగాణ ఐకేపీ వి ఓ ఏ ఉద్యోగుల సంఘం సీఐటియు అధ్వర్యంలో చలో హైదరాబాద్ తరలివెళ్లకుండా వీ ఓ ఏలను పోలిసులు ఈ రోజు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం 20 వేల వేతనం ఇవ్వాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వీ ఓ ఏలు పద్మ, రాధ, జయశిల, మాధవి, విజయ, స్వప్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలి

**సూర్య చందుర్తి**



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ సూచనల మేరకు మంగళవారం రోజున చందుర్తి మండల కేంద్రంలో జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్, అభియాన్ అనే ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి ఎండి అవేజ్, చందుర్తి మండల కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్‌లు పాల్గొని వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తాము చేసిన సంక్షేమ పథకాలను ఈనెల 29న నిర్వహించే పాదయాత్ర కోసం చందుర్తి మండలంలో అన్ని గ్రామాలను కలుపుతూ రోడ్డు మ్యాప్‌ను తయారు చేయాలని కార్యక్రమంలో గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, ప్రధాన కార్యదర్శి గొట్టి ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బీమరాజ్ కనకరాజు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# శుద్ధ జలం అందించే ఉద్దేశంతోనే ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు

## - రాయికల్ మంచినీటి పథకానికి 4.97 కోట్లు - నెల రోజుల్లో ప్రజలకు శుద్ధ జలం అందించాలి

## - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు శుద్ధ జలం అందించే ఉద్దేశంతోనే ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు 14 కోట్ల నిధులు మంజూరు చేశారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకం మరమ్మత్తు పనులను ఇరిగేషన్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం రాయికల్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వం తలపెట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నీరు సరఫరా చేస్తామని ప్రకటించినప్పటికీ నీరు అందలేదన్నారు. డబ్బా నుండి వచ్చే నీరు సుమారు 40 కిలోమీటర్లు ఉండగా 20 కిలోమీటర్లు పైగ నీటి సరఫరాతో క్లోరినేషన్ కోల్పోయి వచ్చిన నీరు శుద్ధ జలం ఎలా అవుతుందన్నారు.జగిత్యాల్ నియోజకవర్గ పరిధిలో రాయికల్, బీర్పూర్, జగిత్యాల్ మండలం పొలాస ఫ్లోరైడ్ రహిత



మంచినీటి పథకం పునరుద్ధరణకు సి పి డబ్ల్యూ ఎస్ నిధుల నుండి రూ.14 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని అందులో భాగంగానే రాయికల్ ఫిల్టర్ బెడ్కు రూ.4.97 కోట్లు నిధులు మంజూరుతో మరమ్మత్తు పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో అలం క్లోరినేషన్ నీటి సరఫరా అమల్లో ఉండేదని ప్రస్తుతం ఫిల్టర్ షాన్, ఫిల్టర్ గ్యాస్ క్లోరినేషన్ పద్ధతిలో శుద్ధ జలాన్ని నెల రోజుల్లో అందించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రాయికల్ పట్టణంలోని 9,10,11 వార్డుల్లో నీటి కొరత తీర్చేందుకు పైప్ లైన్, బూస్టర్ పంపు, టాంకర్స్, బోర్ వెల్ ద్వారా త్రాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అమృత్ పథకం అమలకు రాయికల్ పట్టణంలో స్థల సేకరణ చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాయికల్ పట్టణంలో 4 వాటర్ ట్యాంకులు ఉన్నాయని ఫిల్టర్ బెడ్ నుండి వాటర్ ట్యాంకులకు నీరు చేరేందుకు కొత్త పైప్ లైన్ కనెక్షన్ చేపట్టాలన్నారు.సమయం వృధా కాకుండా పాత పైప్ లైన్ ద్వారా రా వాటర్ పంపి మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్,ఇరిగేషన్ డి ఈ జలంధర్ రెడ్డి,ఏఈలు ప్రసాద్, దీపక్,చంద్రకాంత్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్, షాకీర్,నరేష్,రమేష్, గంగారెడ్డి, రాకేష్ నాయక్, రాజేష్,గుమ్మడి సంతోష్,అశోక్ పాల్గొన్నారు.

# ప్రజా ఆస్తులు సంరక్షించడం ప్రజాప్రతినిధుల బాధ్యత

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజా ప్రతినిధిగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు ప్రజా ఆస్తులు కూడా సంరక్షించడం బాధ్యత అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్ ఆర్ ఎస్ పి నిర్మాణ దశలో ధరూరు రెవెన్యూ గ్రామం నుండి 200 ఎకరాల భూమి సేకరించిన భూములు జగిత్యాలకు వరంగా మారాయన్నారు. దరూర్లో ప్రభుత్వ భూములు పరిరక్షించడంతో జగిత్యాల కలెక్టరేట్,ఎస్పీ కార్యాలయం నిర్మించుకోవడం జరిగింది. దేవాదాయ శాఖ ఆస్తులు రక్షించడం కూడా ప్రధానంగా భావించానన్నారు. నర్సింగ్ పూర్లో వందలాది ఎకరాలు గతంలో కొంతమంది అనర్హులు రెవెన్యూ అధికారులతో



కుమ్మక్కై కాజేసిన భూములు రక్షించాల్సిన బాధ్యత ఉంది.ధరణిని ఆసరాగా చేసుకుని కొంతమంది సర్వే నంబర్ 437, 251లలోని భూములను రికార్డుల్లో అనర్హులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్యాక్రాంతమైన భూమి వివరాలు తెలుపాలని జనవరి 18 న జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా లేఖ రాశాను.ఏడాది తర్వాత సర్వే నంబర్ 437 కు సంబంధించిన వివరాలు మాత్రమే అందజేశారు.251 సర్వేలోని భూమి వివరాలు అందజేయాల్సి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు.437లో 90 ఎకరాల భూమి అనర్హుల పేర్లు చేర్చినట్లు గుర్తించి, చర్యలు చేపట్టారు.అసైన్మెంట్ భూమి 13.21 ఎకరాలు నిబంధనలు ఉల్లంఘించి క్రయ విక్రయాలు జరిగిన భూమితో పాటు 76 ఎకరాల 19 గుంటల భూమి స్వాధీనం చేసుకున్నారు.అన్యాక్రాంతమైన ఎకరాల 90 ప్రభుత్వ భూమిని కలెక్టర్ స్వాధీనం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తున్న అన్నారు. అనర్హులు అని తెలిసి కూడా భూములు పట్టాలు చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి అన్నారు. భవిష్యత్లో ఇటువంటి పొరపాట్లు జరుగకుండా అక్రమనదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమంగా పట్టాలు చేసిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు.

## వీణవంకలో చలివేంద్రం ప్రారంభం

**సూర్య, వీణవంక**



వీణవంక బస్టాండ్ కూడలి వద్ద చలివేంద్రాన్ని మంగళవారం ఎంపిడివో శ్రీధర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకుని వీణవంక బస్టాండ్ కూడా వద్ద వచ్చి పోయే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరు చలివేంద్రాన్ని ఉపయోగించుకొని దాహాన్ని తీర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి యశోద, ఏపీవో స్వామి, ఈసీ రాజ్ కుమార్, సుష్మ, ప్రశాంత్, గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ఓదార్పులు, పరామర్శలు

**సూర్య గంగాధర**





గంగాధర మండలంలోని పలు గ్రామాలలో బిఆరెస్ నాయకులతో కలిసి మంగళవారం ప్రజలను, సహచరులను ఓదార్పులు, పరామర్శలు చేశారు. మండలంలోని గర్శకుర్తిలో ఇటీవల మరణించిన తడకమడ్ల వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను ను ఓదార్చి పరామర్శించి దైర్యం చెప్పారు.,ఇదే గ్రామంలోని కలాకాని గణేష్ పక్షవాతంతో బాధపడుతుంటే పరామర్శించారు.ఆచంపెల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఆరే లచ్చయ్య కుటుంబం కలిసి ఓదార్చి, ధైర్యం చెప్పారు. రంగారావు పల్లె గ్రామంలో ఇటీవలే మరణించిన ధ్యావ సుభద్ర కుటుంబాన్ని పరామర్శించి దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట ఆకుల మధుసూదన్ కంకణాల విజేందర్ రెడ్డి ద్యావా మధుసూధన్ రెడ్డి వేముల దామోదర్, రామిడి సురేందర్, పాశం కుమార్సం,సుందరగిరి చంద్రబాబు,తడిగొప్పుల రమేష్, కొమురయ్య, మల్లయ్య,మామిడి అఖిల్, బుర్ర అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే, ఆయన సతీమణి సావిత్రీ భాయి పూలేలకు భారత రత్న ప్రకటించాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కేంద్రప్రభుత్వంను డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బీసీ జేఏసీ భవన్లో విలేకరులతో మాట్లాడారు.మహాత్మా బిరుదు దేశంలో అన్నింటికన్నా చాలా గొప్పదన్నారు. దీనికి దేశ వ్యాప్తంగా ప్రజలు పూలే,గాంధీజీకి మాత్రమే ఇచ్చారన్నారు.పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని,అలాగే తెలంగాణ అసెంబ్లీలో సైతం ఏకగ్రీవంగా పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేయాలని కోరారు. ఈ మేరకు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాశ్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి మారిశెట్టి ఆశోక్,,మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు పుప్పాల నర్సింగ రావు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల నియోజకవర్గంలో వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు ఎమ్మెల్సీకి అర్జీ చేసుకోగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సీఎం సహాయనిది నుండి మంజూరైన చెక్కులను జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, పట్టణ మండల అధ్యక్ష కార్యదర్శులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే మూడవ మహాసభ సన్నాహక సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



టీయూడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లాశాఖకు త్వరలో జరగబోయే మూడవ మహాసభకు సంబంధించిన సన్నాహక సమావేశం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ సొంత భవనంలో మంగళవారం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎన్నికల కార్యాచరణ, నిర్వహణకు సంబంధించిన ఆహ్వాన కమిటీ నియమించారు. ఈ కమిటీలో జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులతోపాటు 9 మంది ప్రధాన పత్రికల స్టాఫ్ రిపోర్టర్లు సభ్యులుగా, ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి, రాష్ట్ర నాయకుల వారి అనుకూల సమయం కేటాయించడం గురించి జిల్లా నాయకత్వం వారిని సంప్రదించి మహాసభ తేదీని ఖరారు చేయుటకు ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, ఏ.ప్రదీప్ కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రా న్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, నక్క లక్ష్మణ్ యాదవ్, లతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాలకు చెందిన ప్రెస్ క్లబ్ బాధ్యులు జిల్లాలోని స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

## శంభునిపల్లి అంగడి వేలం వాయిదా

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన అంగడి వేలం వాయిదా పడినట్లు పంచాయతి కార్యదర్శి ఇంగిలే కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ ఈ నెల 28న ఉదయం 11.30 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వేలంలో కొత్తగా పాల్గొనదలిచిన వారు ఈ నెల 27న సాయంత్రం 4 గంటల వరకు రూ. 20 వేల డీడీ " పంచాయతీ కార్యదర్శి, శంభునిపల్లి " పేరున తీసి గ్రామ పంచాయతి కార్యాలయంలో సమర్పించాలని ఆయన సూచించారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయాలి...

## - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్‌లో గల రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దాదాపు100 బైకులతో ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. ర్యాలీ అనంతరం పెద్దపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సమస్యలపై సర్వేలు చేయడం జరుగుతుందని, సర్వేల ద్వారా వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్ గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఒక బస్సు ప్రయాణం తప్ప మిగతావి ఏమి




అమలు జరగలేదని అన్నారు. మహిళలకు 2500 ఇస్తామన్నది అమలు జరగలేదని, వ్యవసాయ కూలీలకు 12000 ఇస్తామని ఇవ్వలేదని, ఎస్సీ ఎస్టీలకు 12 లక్షల ఇస్తామన్నది అమలు జరగలేదని అన్నారు. రైతుబంధు పంట రుణ మాఫీ పూర్తిగా జరగలేదని, రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలు ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని వాళ్ళు ఉన్నారని, వాళ్లకి సొంత ఇల్లు నిర్మిస్తామని గత ప్రభుత్వం ఇప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా చెప్పింది కానీ ఇప్పటివరకు ఎవరికీ కూడా ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. రెండు సంవత్సరాలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలను గుర్తించి భూ పోరాటం చేయడం జరుగుతోందని అన్నారు. గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, ఇల్లు కట్టుకోవడానికి 5,00,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, జిల్లాలో పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు పెంచకుండా మోసం చేసిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ఈ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలకు పూనుకుం టామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, రాష్ట్ర నాయకులు బిక్షమయ్య, కోట రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్, సీపెల్లి రవీందర్,జి జ్యోతి, మండల కమిటీ సభ్యులు మోదంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, సీ పెల్లి దిలీప్, నవీన్, వెంకటస్వామి, ఖాజా, రాజమలు, సాగర్, CPM నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పెద్దపల్లి మండలంలో రైతుల వరి మరియు మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిని నష్ట పోవడం జరిగినదని నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం రోజున స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ వినతిపత్రం అందజేసిన అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా ఆరుకాలం కష్టపడి పండించిన రైతులకు తీవ్ర దుఃఖాన్ని మిగిలించిందని,ఈ వడగండ్ల వర్షం వల్ల వేల ఎకరాల మొక్కజొన్న గాలివానకు పూర్తిగా పడిపోయి దెబ్బ తినడమే కాకుండా రాళ్ల వర్షంతో వరి పొలాల్లో వరి గొలుసులకు ఒక్క వరి గింజ కూడా లేకుండా రాలిపోవడం జరిగిందని,పెట్టుబడి పెట్టి వరి మరియు మొక్కజొన్న



సాగు చేస్తే పంట చేతికి అందే సమయానికి అకాల వర్షం వల్ల పూర్తిగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో రైతంగం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే వ్యవసాయ అధికారులతో ప్రతి గ్రామ గ్రామాన సర్వే చేయించి వడగండ్ల వర్షం వళ్ళ నష్టపోయిన రైతులకు మొక్కజొన్న మరియు వరికి ప్రతి ఎకరాకు 50 వేల చొప్పున ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సారెస్పీ డి 83 మరియు డి 86 కెనాల్‌ల క్రింద లక్షల ఎకరాలు పెద్దపెల్లి అసెంబ్లీ పరిధిలో సాగు చేయడం జరుగుతుందని ఎస్సారెస్పీ జిల్లా అధికారులను సంప్రదించగా వారి గైడ్లైన్స్ ప్రకారం గంటలకు ఒకతడి మాత్రమే నీటిని ఇస్తామని, కాని ఒక తడి మాత్రమే ఇస్తే పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని, అదనంగా ఇంకొకసారి కూడా నీరు ఇచ్చి పంటలను కాపాడాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, టౌన్ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, తంగడ రాజేశ్వర్ రావు,వొల్లె తిరుపతి,ఎర్రోళ్ల శ్రీకాంత్, ముంజ రాజేంద్రప్రసాద్, సబ్బు మల్లయ్య, గాదాసి సతీష్, కుక్క అంజి మధు, శివయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ నియామకం ఎన్నడు?

## - ఈఎస్ఐ సేవలపై కార్మికుల అసంతృప్తి

**సూర్య పాలకుర్తి**

మండలంలోని బసంత నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ వర్క్స్ కర్మాగారం కాంట్రాక్ట్ కార్మికులు ఈఎస్ఐ సేవలపై తీవ్ర సంతృప్తిని వ్యక్తం చేశారు. గత ఎనిమిది నెలల నుండి ఈఎస్ఐ ఆసుపత్రిలో డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు ఈ మేరకు కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి ఆదేశాల మేరకు యూనియన్ నాయకులు మంగళవారం రామగుండం లో ఉన్న ఈఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ ను కలిసి తమ ఆవేదనను వెళ్ళబుచ్చారు. గత ఎనిమిది నెలల నుండి కార్మికులు డాక్టర్ లేకపోవడం వల్ల సరైన వైద్యం అందడం లేదని తమ కుటుంబాలకు కూడా



వైద్యం అందరిని ద్రాక్షగా మారిందని అన్నారు. ఒక భారీ కర్మాగారంలో పని చేస్తున్న తమకు ఈఎస్ఐ సేవలు చాలా అవసరమని మరి ఎనిమిది నెలల నుండి ఆస్పత్రిలో డాక్టర్ లేకపోవడం పై యూనియన్ పరంగా తీవ్రంగా అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నట్టు వారు బ్రాంచ్ మేనేజర్ రావు దృష్టికి తీసుకుపోయారు వారం రోజుల్లో డాక్టర్ నియామకం చేపట్టాలని వారు ఆయనను కోరారు. సమస్య ఇక్కడ పరిష్కారం కాకపోతే వరంగల్ జాయింట్ డైరెక్టర్ ను కూడా కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వివరిం చారు. ఈఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ ను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ సలహాదారులు బత్తిని సతీష్, వేల్పుల, సంపత్ కండే స్వామి, ముల్కనూరి శ్రీధర్ తదితరులున్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు దరఖాస్తు చేసుకోగలరు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్థిక సంవత్సరం 2024-25గాను ఎస్ఎంఏఎం పథకం కింద వ్యవసాయ పరికరాల కొరకు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని రామగిరి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద బ్యాటరీ స్ప్రేయర్లు (4), చేతి పంపులు(4), పవర్



టిల్లర్(1), రోటవేటర్(2), కల్టివేటర్లు(2)లు అందుబాటులో ఉన్నాయని, మహిళా దరఖాస్తుదారులు దరఖాస్తు ఫారంతో పాటు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజు ఫోటో, రోటవేటర్ కల్టివేటర్ల కొరకు ట్రాక్టర్ సంబంధించిన ఆర్ సిలతో సమీప వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

# డయాగ్నోసిస్ సెంటర్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

## - జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రైవేట్ డయాగ్నోసిస్ సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వానిబంధనలు పాటించాలని పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి తెలిపారు. మంగళవారం రోజున పెద్దపల్లి టౌన్‌లోని ప్రైవేట్ డయాగ్నోసిస్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతి నగర్‌లోని లక్ష్మి శ్రీనివాస డయాగ్నొస్టిక్ అండ్ ఇమేజింగ్ సెంటర్, కమాన్ రోడ్ లైన్‌లో గల ప్రైమ్ డయాగ్నొస్టిక్ సెంటర్‌లను తనిఖీ నిర్వచించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. గత తేదిలలోని ఇమేజింగ్ లను కూడా చూశారు. “పుట్టబోయేది ఆడబిడ్డా, మగ బిడ్డా అని ఇక్కడ చెప్పబడదు, అది చట్ట రీత్యా నేరం” అని బోర్డులు అందరకి అగుపడేలా పెట్టాలి అని అన్నారు. నక్షత్ర కంటి దవాఖానా, మల్లికార్జున హాస్పిటల్, తిరుమల హాస్పిటల్, అనీస్ హోమియో క్లినిక్‌లను తనఖీ చేశారు. చిన్న లోపాలు ఉంటే సరిచేసుకోవాలి అన్నారు. ప్రైస్ లిస్ట్ ప్రకారం మాత్రమే ఫీజు తీసుకోవాలి అని అన్నారు. అగ్నిమాపక చర్యలో భాగంగా ఫైర్ ఎక్స్టింగ్ విషర్ లను గోడకు బిగించాలని, వాటిలోని గ్యాస్ ను ఎక్స్పైర్ కాగానే కొత్త గ్యాస్ నింపించాలి అని అన్నారు. బయో మెడికల్ వేస్టేజ్‌ను ప్రాపర్‌గా డిస్పోజ్ చేయాలి అని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లి ష్మెంట్ చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలి అని అన్నారు. లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 27న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో బహిరంగ వేలం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం ఈ నెల 27వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. లడ్డు, పులిహోర అమ్ముకొనుటకు రూ.20 వేలు, కొబ్బరికాయలు అమ్ముకొనుటకు రూ.20 వేలు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొను టకు రూ.10 వేలు ధరావత్తు సొమ్ము నగదు రూపంలో చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు.



# ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పొడగించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఫీజు చెల్లింపు గడువును మరో నెల రోజులు పొడిగించాలని రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరించబడిన ప్లాట్లలో గృహ నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం అవుతుందని, అలాగే నిర్మాణ అనుమతి ఫీజులో కొంత రాయితీ కూడా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.అయితే, మార్చి 31తో గడువు ముగుస్తుండటంతో, ఆన్‌లైన్ సర్వర్ సమస్యలు, నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మునిసిపాలిటీల నుండి అనుమతుల జాప్యం కారణంగా చాలామంది దరఖాస్తుదారులు ఫీజు చెల్లించడంలో ఇబ్బందులు పడుతున్నారని రమేష్ తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం గడువును పొడిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ అధికారులు కూడా ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ పథకం అందరికీ అందుబాటులోకి వచ్చేలా చూడాలని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

# మంథనిలో న్యాయవాదులు విధుల బహిష్కరణ

**సూర్య మంథని**

హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్‌ను దారుణంగా హత్య చేసిన సంఘటనపై నిరసన తెలుపుతూ



మంథనిలో న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరిం చారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపు మేరకు మంథనిలో న్యాయవాదులు అందరూ కలిసి ఇజ్రాయిల్ మృతికి సంతాపం తెలుపుతూ విధులను బహిష్కరించామని తెలిపారు. న్యాయవాదులపై దాడులు జరగడంతో పాటు హత్యలకు పాల్పడుతున్నారని న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తూ మంథని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మూల స్వాతి గౌడ్‌కు బార్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు,ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి,ప్రధాన కార్యదర్శి సహేం దర్ రెడ్డి,కోశాధికారి ఆంజనేయులు, న్యాయవాదులు శశికాంత్ కాచే, రమేష్ బాబు, భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్,శశిభూషణ్ కాచే,జంజర్ల శేఖర్,ఆర్ల నాగ రాజు, సుభాష్, శ్రీనివాస్,వెంకటరామ్ రెడ్డి,రాచర్ల రాజేందర్ పాల్గొన్నారు.

# మంత్రిగా పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌కు ఏంచేశారో చెప్పాలి?

**- బండి సంజయ్ ఒక కార్పొరేటర్ లాగా మాట్లాడటం సిగ్గుచేటు**
**- కేటీఆర్‌ను విమర్శించే స్థాయి సునీల్ రావుకు లేదు**
**- నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



15 నెలల కాలంలో మంత్రిగా పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌కు ఏంచేశారో చెప్పాలని నగర బిఆర్ ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేసారు. నగరంలోని 37వ డివిజన్లోని మీకోసం కార్యాలయంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి. అర్. ఎస్ ప్రభుత్వ హయంలోనే కరీంనగర్ అన్నివిధాల అభివృద్ధి చెందిన విషయం మంత్రి పొన్నం ప్రభాకర్ గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి జరగలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. ఇటుకేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిని మరచి, ఒక కార్పొరేటర్ లాగా మాట్లాడటం సిగ్గు చెటన్నారు. కెసిఆర్‌కు దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉంది అన్న విషయం బండి సంజయ్‌కు ఎలా తెలిసింది, అందులో పని చేశారా అని ఎద్దేవా చేసారు. రేవంత్ రెడ్డి దగ్గర మెప్పు పొందేదుకే బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. బండి సంజయ్‌కు దమ్ముంటే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మీద మాట్లాడాలని హితవు పలికారు. గత రెండు రోజుల క్రితం కేటీఆర్ ర్యాలికి యువత నుంచి వచ్చిన స్పందన చూసి బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు లాగులు తడిశాయన్నారు. కేటీఆర్‌ను విమర్శించే స్థాయి సునీల్ రావుకు లేదన్నారు. కేటీఆర్ కాలి గోటికి కూడా సునీల్ రావు సరిపోడనీ విమర్శించారు. సునీల్ రావుకు మేయర్ హెుదా ఇచ్చిందే బి. అర్. ఎస్. పార్టీ అని గుర్తు చేశారు. అధికారం కోసం పార్టీ నాయకులను జోకే చరిత్ర సునీల్ రావుదని విమర్శించారు. దొడ్డిదారిన పదవి పొంది కోట్లు సంపాదించా దన్నారు. కరీంనగర్ రాజకీయాల్లో ఊసర వెల్లిగా సునీల్ రావుకు పేరుందని విమర్శించారు. ఊసర వెల్లి సునీల్ రావు పట్ల బండి సంజయ్ జాగ్రత్త గా ఉండాలని కేంద్ర మంత్రికి సూచించారు. అత్యంత అవినీతి పరుడు ఎవరని గూగుల్‌లో వెతికితే సునీల్ రావు పేరు వస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలను విమర్శిస్తే సునీల్ రావు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. స్మార్ట్ సిటీ లో బండి సంజయ్ పాత్ర లేదని బి. అర్. ఎస్ లో ఉన్నప్పుడు విమర్శించిన విషయం సునీల్ రావు మరిచి పోయావా అని ఎద్దేవా చేశారు. కరీంనగర్ అభివృద్ధి మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తోనే సాధ్యమైందని గుర్తు చేశారు. కెసిఆర్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ కలిసి డైవర్షన్ డ్రామాలు చేస్తున్నారని వారు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో చల్ల హరి శంకర్‌తో పాటు బిఆర్ ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, విద్యార్థి విభాగం అధ్యక్షులు బొంకూరి మోహన్, కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ మైనార్టీ అధ్యక్షులు నవాజ్, పార్టీ డివిజన్ అధ్యక్షులు నేతి చంద్రశేఖర్, ఆరె రవి గౌడ్, జెల్లోజి శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, రాజేందర్, దుడెల్ల ప్రశాంత్, కర్రే అనిల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నారదాసు వసంతరావు, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, మెరుగు శ్రీనివాస్ గౌడ్, ఉమా శంకర్, ఒడ్నాల రాజు, సతినేని శ్రీనివాస్, గూడెల్లి రాజ్ కుమార్, మంచి కట్ల కిషోర్, నరసింగరావు, మైనార్టీ నాయకులు నయీమ్, మహిళా నాయకురాలు గంటల రేణుక, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి హెచ్ డి పట్టా అందుకున్న చింతపల్లి శ్రీనివాస్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**






విద్యను మించిన వెలుగు కిరణం మరొకటి లేదని మనందరికి తెలుసు. ఇదే విషయం తన అణువణువులో నింపుకొని విద్యలోనే అత్యంత ఉన్నత విద్య అయిన పి హెచ్ డి పట్టాను చింతపల్లి శ్రీనివాస్ రావు కైవసం చేసుకున్నారు. ఆయన కరీంనగర్ జిల్లాలోని సాధారణ రైతు కుటుంభంలో జన్మించి ఎలాంటి పరిస్థితులైన తనకు అనుకూలంగా మార్చుకొని బంధువుల, మిత్రుల స్ఫూర్తితో డిగ్రీ, పిజిని పూర్తి చేసుకున్నారు. విద్యకు ఉన్న విలువ అర్థం చేసుకొని విద్యను సమాజాల్లోని అన్ని వర్గాల వారికి విద్యను అందించాలని దృక్పథంతో సాధన ట్యుటోరియల్ ని కరీంనగర్ పట్టణంలో స్థాపించి 30సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులకు కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ ఇవ్వటం జరిగింది. 2004వ సంవత్సరంలో సాధన స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ పాఠశాలను ప్రారంభించి గత 21 సంవత్సరాలుగా సమాజానికి సేవ చేస్తున్నారు. "సమ్ ఫిక్స్‌డ్ పాయింట్ రిజల్ట్స్ ఇన్ ప్రాబబిలిస్టిక్ ఫజీ మెట్రిక్ స్పేస్" అనే థీసిస్‌ను సమర్పించిన తర్వాత డాక్టర్ శ్రీనివాసరావుకు పిహెచ్‌డి ప్రదానం చేయబడింది. ఈ అవార్డును సిబిఐటిలోని గణిత విభాగానికి చెందిన డాక్టర్ ఎ. పద్మ మరియు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ జి. శోభలత వంటి ప్రముఖ పండితులు ఉన్న వైవా-వోస్ బోర్డు సిఫార్సుల ఆధారంగా ద్రావిడ విశ్వవిద్యాలయం కుప్పంలోని శ్రీనివాసవనం జారీ చేసింది. ఈ ప్రక్రియ అంతటా డాక్టర్ విజయ్ కుమార్ ఆయనకు మార్గదర్శకంగా వ్యవహరించారు, అవార్డు ప్రదానోత్సవానికి హాజరయ్యారు. గణిత విద్యా సంఘం, కరస్పాండెంట్లు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులతో పాటు, డాక్టర్ శ్రీనివాసరావు విద్య, గణిత రంగానికి ఆయన చేసిన విశేషమైన కృషిని గుర్తిస్తూ అతని విజయాన్ని సంబరాలు చేసుకున్నారు.

# మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లిలను కలిసిన జే ఏ సి సభ్యులు

**- విగ్రహాల ఆవిష్కరణకు చర్యలు తీసుకోవాలి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్ టి సి బస్టాండ్ ముందర విగ్రహాల ముసుగుల తొలగింపు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ జేఏసి సభ్యులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మంగళవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసారు. మండల కేంద్రంలో నెలకొల్పిన విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ పొలిటికల్ జేఏసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ద్వారా మంత్రిని కలిసి వినతి చేసారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో ఆర్టిసి ప్రాంగణం సుందరంగా ఉంటుందని, ఆ దిశలో ఆలోచించాలని జేఏసి సభ్యులు పొన్నంను కోరారు. అనం తరం అసెంబ్లీకి వెళ్లిన జే ఏ సి సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యకు వెంటనే పరిష్కా రం చూపించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఆర్టిసి ఎండి సజ్జనార్‌లకు లెటర్ రాసి నట్లు ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. కొంకటి లక్ష్మీనారాయణ, సుగుర్తి జగదీశ్వరా చారి, దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, వంతడు పుల సంపత్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా మాజీ సభ్యులు ఎలుక ఆంజనేయులు, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు కనకం రాములు, సముద్రాల లక్ష్మణ్‌లు హైదరాబాద్ వెళ్లిన వారిలో ఉన్నారు.

# వేసవిని తట్టుకోవడానికి ఫ్లిప్‌కార్ట్ సూపర్ డీల్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ఫ్లిప్‌కార్ట్ భారతదేశంలో వేసవి వేడిని తగ్గించేందుకు ప్రత్యేక డీల్స్‌తో కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' పేరుతో వచ్చిన ఈ ప్రచారం, వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని హాస్యంతో మిళితం చేస్తూ వినూత్నంగా ఆకట్టుకుంటోంది. ఈ ప్రచారంలో భారతీయ గృహాల్లో వేసవి సీజన్‌లో ఎదురయ్యే సమస్యలను చూపిస్తూ, వాటికి ఫ్లిప్‌కార్ట్ అందించే చల్లదనపు పరిష్కారాలను హైలైట్ చేసింది. విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్లు, ఎయిర్ కండిషనర్లు, కూలర్లు వంటి ఉత్పత్తులపై ఆకర్షణీయమైన ఆఫర్‌లు అందుబాటులో ఉన్నాయి. మార్చి 26-31 వరకు ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్ ఆఫర్లలో రూ. 26,490 నుంచి ఎయిర్ కండిషనర్లు, రూ. 1,999 నుంచి ఫ్యాన్లు, రూ. 3,999 నుంచి కూలర్లు లభిస్తాయి. వీటితో పాటు ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు, నో-కాస్ట్ ఈఎంఐ వంటి ప్రత్యేక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్ మార్కెటింగ్ హెడ్ ప్రతీక్ శెట్టి మాట్లాడుతూ, భారతీయ వినియోగదారుల అవసరాలకు తగిన చల్లదనపు పరిష్కారాలను అందించడం ఈ ప్రచారం లక్ష్యమని తెలి పారు. 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్ రూపొందించిన ఈ ప్రచారం, గృహాల్లో వేసవి వేడి వల్ల ఎదురయ్యే అనుభవాలను వినోదాత్మకంగా చూపిస్తూ, ఉత్తమ పరిష్కారాలను అందించడానికి ప్రోత్సహిస్తోంది అని అన్నారు

# ఆలయ ఫౌండేషన్ సహకారంతో వికలాంగునికి కృత్రిమ కాలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిదిలో అంబేద్కర్ నగర్ చెందిన వద్లూరి పోచయ్య అనే కార్మికుడు ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి వికలాంగులయ్యాడు ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేతను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అధికారి చొరవతో శ్రీ భగవాన్ మహావీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్‌ను అందించడం జరిగింది. గుణ సాగర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో విద్యా వైద్యం ఉపాధి కార్యక్ర మాలను చేస్తున్నామని నరహరి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వుండి జన్మభూమిపై మమకారంతో సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సూర్య హుజురాబాద్**



హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది ఇజ్రాయిల్ పై పాశవికంగా దాడి చేసి హత్య చేసిన హంతకున్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ హుజురాబాద్ బార్ అసోసియషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవాదులపై జరిగే దాడులను అరికట్టేందుకు న్యాయవా దుల పరిరక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, ఉపాధ్యక్షులు బండి రమేష్, న్యాయవాదులు భగవాన్ రెడ్డి, విజయ రెడ్డి, ముక్కెర రాజు, శ్రీధర్ బాబు, లక్ష్మణ మూర్తి, బత్తుల తిరుపతి, విక్రం, ముచ్చ దివ్య, భాను కిరణ్, హరికిషన్, రాజేష్, అనిల్, రవి, కళ్యాణ్, శ్రావణ్, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట వారసంత వేలం వాయిదా

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంటలో ప్రతి మంగళవారం జరుగుతున్న వారసంతలో పశువుల అంగడి కోసం మంగళవారం బహిరంగవేలం ఏర్పాటు చేయగా అది వాయి దా పడింది. మంగళవారం రోజున కమిషనర్ ఎండి ఆయాజ్ అధ్యక్షతన పశువుల వారం అంగడి, తై-బజార్ ఫీజులు వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలమును నిర్వా హంచారు. వేలములో కేవలం 9 మంది మాత్రమే హజరు అయ్యారు. డీడీలు తీసిన వారు అందరూ హాజరు కాకపోవడంతో తిరిగి ఈనెల 27 గురువారం రోజున మధ్యాహ్నం 3.00ని. లకు వేలము నిర్వహించినట్లు కమిషనర్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలములో పాల్గొనదలచిన వారు కమిషనర్, పురపాలక సంఘం, జమ్మికుంట పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి 2,00,000/-ల డిపాజిట్ డి.డి.ని 26-03-2025 రోజున సా4.00 గంటలలోగా కార్యాలయములో అందించి వేలంలో పాల్గొనవచ్చు అని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గంజాయి నియంత్రణ పై పటిష్టమైన నిఘా పెట్టండి

## -చట్టబద్ధంగా మంచి పనులు చేస్తేనే గుర్తింపు -రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**




గంజాయి లభ్యత, విక్రయాలు, వినియోగం పై పటిష్టమైన నిఘా పెట్టడంతోపాటు గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని, ఇందులో ఎవరి ప్రమేయమైన ఉన్నట్లు తేలితే ఎట్టి పరిస్థితుల్లో వారిని ఉపేక్షించవద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో నెలవారి సమీక్షాలో భాగంగా పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో ఆయన నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై సీపీ ఆరా తీశారు. కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగింది అనే అంశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లా దుతూ ప్రతి ఒక్క పోలీసు అధికారి చట్టబద్ధంగా మంచి పనులు చేయాలనే ఆలోచన నిత్యం కలిగి ఉండాలని, ఇది సమాజానికి ఇతరులకు సహాయపడటానికి ఒక మంచి మార్గమని గుర్తు చేశారు. చట్టబద్ధంగా మంచి పనులు చేయాలంటే, మనం చట్టాలను గౌరవించాలి, ఇతరులకు సహాయపడాలి అనే విషయాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. చట్టబద్ధంగా పనిచేసినప్పుడే పోలీసులకు గుర్తింపు వస్తుందని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం ఉండేలా చూసుకోవాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరపాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను మరింతగా పటిష్టం చేసుకోవాలని సూచించారు. దొంగతనాలు, దోపిడీలు జరగకుండా జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేయడంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ప్రతి రోజు రెండు గంటల సమయాన్ని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలని, మరో రెండు గంటలు పెండింగ్ కేసుల పై సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్లి పరిస్థితులపై అవగాహన చేసుకుని సమస్యను పరిష్కరించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని, కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలని, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని సీపీ హెచ్చరించారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల రివార్డులను అందజేశారు. ఇంకా ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి.కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ తోపాటు పలువురు సీఐ లు, వివిధ విభాగాలకు చెందిన ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువు.

## - పెరిగిన వ్యవసాయ చేనేత కార్మికుల ఆత్మహత్యలు. 16 నెలల పాలనలో అప్పుల రాష్ట్రంగా తెలంగాణ.
## - ప్రైవేటు ఫంక్షన్లకి హెలికాప్టర్లలో వెళ్లే మంత్రులు ఎస్ఎల్బీసీని ఎందుకు సందర్శించడం లేదు.
## - ప్రభుత్వంపై నిప్పులు చేరిగిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**సూర్య జగిత్యాల:**



తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, హైదరాబాదులో పట్టపగలు మహిళపై జరిగిన అత్యాచార యత్నం ఘటన ఇందుకు నిదర్శనమని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రమణ రాష్ట్ర ప్రభుత్వ పాలనపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏర్పడి 16 నెలలు కాలంలో రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆయన విమర్శించారు. పాలకుల అనుభవ రాహిత్యంతో రాష్ట్రం 70 వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల, చేనేత కార్మికుల ఆత్మహత్యల సంఖ్య రోజుకు పెరుగుతోందని ప్రభుత్వం ఈ ఆత్మహ త్యలను మరుగున పెట్టేందుకు తప్పుడు ప్రచా రాలు నిర్వహిస్తూ కాలం వెళ్లదీస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వడగళ్ల వానతో వేలాది ఎకరాల పంట నష్టం సంభవించినప్పటికీ ఇప్పటివరకు అధికారులు పంట నష్టం పై అంచనాలు వేయలేదని, రైతులని పరామర్శిం చేందుకు ఏ ఒక్క మంత్రి ఇప్పటివరకు పంట నష్టాలు జరిగిన ప్రాంతాలలో పర్యటించలేదని విమర్శించారు. పరిహారం అందించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వారికి పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని ప్రభు త్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా చర్చనీయంశమైన ఎస్ఎల్బీసీ దుర్ఘటన ప్రాంతాన్ని ఇప్పటివరకు సందర్శించని మంత్రులు ప్రైవేటు ఫంక్షన్లకు ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్లడం ఏంటని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ప్రజల పండుగలకు ప్రభుత్వం కానుకలు ఇచ్చిందని, నేడు రాష్ట్రంలో ఏ ఒక్కరికి కూడా ఎటువంటి పండుగ కానుకలు అందించని స్థితికి చేరి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ కేవలం 25 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, రాష్ట్రంలో ఉన్న రైతుల నిష్పత్తిలో అది 30 నుండి 40% గా మాత్రమే ఉండగా ప్రభుత్వం మాత్రం 100% రుణమాఫీ కల్పించామని చెప్పడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పాలనలో కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రకాల నిధులను సాధించుకుని ప్రజా సంక్షేమం కోసం వినియోగించామని కానీ నేడు రాష్ట్రంలో అప్పుల పాలన కొనసాగుతోందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ నుండి 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ టచ్ లో ఉన్నారని వస్తున్న వార్తలపై ఎల్ రమణ స్పందిస్తూ ఇది కేవలం అసమర్థ ప్రభుత్వ పాలన పైనుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు మాత్రమే చేస్తున్న ఒక అబద్ధపు ప్రచారంగా ఆయన కొట్టివేశారు. ప్రజలు తప్పనిసరి అయి నేడు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని భరిస్తున్నారని, టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాల అవుతున్న సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుండి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేసి, అసమర్థ, ప్రజా వ్యతిరేక ప్రభుత్వ పాలనపై పోరాటం సాగించాలని ఎల్ రమణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ రమణ పలువురు లబ్ధిదారులకు అందించారు. ఈ సమావేశంలో నాయకులు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్, ఆయిల్నేని సాగర్ రావు, గట్టు సతీష్, ఒల్లెం మల్లేశం, ఒల్లాల గంగాధర్, దయల మల్లారెడ్డి, కోరు కంటి రాము, ఆనందరావు, సత్యనారా యణ రావు, గంగారెడ్డి, గంగాధర్, రాగుల రాజు, గంగిపల్లి వేణు, గుండేటి మారుతి తదితరులు పాల్గొన్నారు.

# క్యాస్ట్ ఇన్కం కటకట రెవెన్యూ ఆఫీసు కిటకిట !

**సూర్యముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో నిరుద్యోగ యువతీ యువకుల రద్దీగా కనిపిస్తున్నారు. ఆరా తీస్తే ప్రభుత్వం ప్రకటించినటువంటి రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోవడానికి కులము మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి చేయడంతో నిరుద్యోగ యువత తాసిల్దారు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది. దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ ఏప్రిల్ 5 కావడంతో యువత కుల మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తు చేసుకోవడానికి వెళ్లడం అక్కడ చూస్తే పొలాలు భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వచ్చిన జనాలు, కార్యాలయానికి ఇతర పనుల కోసం వచ్చిన ప్రజలు ఉండడంతో అధికారుల సమయం సర్దుబాటు కాకపోవడంతో అధికారుల సంతకాల కోసం గంటల తరబడి యువత వేచి చూడాల్సి వస్తుంది.

# హనుమాన్ మాల ధరించాడని విద్యార్థిపై దాష్టీకం

## - సెయింట్ ఆన్స్ పాఠశాలలో సిబ్బంది నిర్వాకం..
## - ఆందోళన చేపట్టిన బిజెపి నేతలు.



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

హనుమాన్ మాల ధరించి పాఠశాలకు వచ్చిన విద్యార్థి పట్ల సిబ్బంది అనుచితంగా ప్రవర్తించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. దీనికి సంబందించిన వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాకేంద్రంలో రంగంపల్లిలో గల సెయింట్ ఆన్స్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి హనుమాన్ దీక్ష ధారణ చేశాడు. యధా విధిగా పాఠశాలకు వచ్చిన విద్యార్థిని బట్టలు విప్పి స్కూల్ యూనిఫాములో రావాలని ఆగ్రహం వ్యక్తం చేసిన పాఠశాల సిబ్బంది, బాలుడిని రెండుగంటల పాటు క్లాసు బయట నిలబెట్టారని తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల వద్ద సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. విషయం తెలుసుకున్న భారతీయజ జనతా పార్టీ నేతలు పాఠశాలకు చేరుకున్నారు. సిబ్బందితో మాట్లాడగా వారు పొంతనలేని సమాదానాలు చెప్పడంతో పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఉద్దేశ్యపూర్వకంగానే మాల ధారణ చేసిన విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్షలో ఉన్న బాలుడిపట్ల అవమానకరంగా ప్రవర్తించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేఊఅలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా తాము చేసింది పొరపాటేనని మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటామని పాఠశాల హెడ్ మాస్టర్ క్షమాపణలు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పెద్దపల్లి సిఐ, ఎస్ఐ ఆందోళనకారులకు నచ్చజెప్పి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగార్, పాఠశాలలో జరిగిన సంఘటన ఒక్కసారిగా పట్టణంలో చర్చణీయంశమైంది.

# ఆశా వర్కర్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న సమయంలో పోలీసులు వారిని అరెస్టు చేశారనీ దీనికి ఆశా వర్కర్లు మంగళవారం నిరసన తెలిపారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస వేతనం 18 వేలు అమలు చేయాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి , పనిభారాన్ని తగ్గించాలి, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, ఆశ వర్కర్లు అనిత, రాణి, నవత, స్వప్న, జివంతి, సిమా, సావిత్రి, చంద్ర కళా, సరిత, జామున, లావణ్య, మమత, మనీషా, రజిత, సుజాత, సువర్ణ, ప్రేమ లత ఉన్నారు.



సూర్య
www.suryaa.com



## మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ నగర అభివృద్ధి కి వ్యతిరేక మైన కార్యక్రమాలు మాను కోవాలి

**- ఇంజనీరింగ్ కళాశాలను హుస్నాబాద్ కు తరలించడం శోచనీయం. - మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**- సిఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన మాజీ మేయర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ నగర అభివృద్ధి కి వ్యతిరేక మైన కార్యక్రమాలు మాను కోవాలనీ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కి సాంక్షన్ చేసిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఏర్పాటు చేస్తున్నట్లుగా జీ.వోను విడుదల చేయడం జరిగిన దృష్ట్యా సిఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసినారు.లేఖలో ఆయన తెలుపుతూ కరీంనగర్ జిల్లా కేంద్రం లో ఉన్న శాతవాహన యూనివర్సిటీకిలో కాకుండా జిల్లా హెడ్ క్వాటర్ ను కించ పరిచే విధంగా, ప్రజలు విద్యార్థుల మనోభావాలను కించ పరిచే విధంగా ఇంజనీరింగ్ కళాశాలలను సిద్దిపేట జిల్లా పరిదిలోని హుస్నాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం అనేది చాలా దారుణమైన చర్య. కరీంనగర్ హెడ్ క్వాటర్ లో ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు అనువుగా, వెసులు బాటు, సౌకర్యం గా ఉన్నప్పటికీ అలాంటి విషయాన్ని తిరస్కరించి మీరు హుస్నా బాద్ ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయడం చాలా దారుణం. దీని వల్ల భవిష్యత్తులో ఎంతో మంది విద్యార్తిని విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. శాతవాహన యూనివర్సిటీ క్యాంపస్ ఏరియాలో ఎకరాల కొద్ది భూమి ఉండి ఎంత సౌకర్యాలు ఉన్నప్పటికీ హుస్నాబాద్ లో ఏర్పాటు చేసేందుకు మొగ్గు చూపడం శోచనీయం. కావున ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఇట్టి నిర్ణయాన్ని వెంటనె



ఉపసంహారించుకొని... కరీంనగర్ జిల్లా కేంద్రం లోని శాతవాహన యూనివర్సిటీ ఆవరణలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీస్కోవాలి. లేని పక్షంలో జిల్లా ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఆంధోళనలు ప్రారంభం అవడం కాయం అని తెలియజేశారు. కరీంనగర్ నగరంలో అన్ని రకాల సౌకర్యాలు, ఇంత వెసులుబాటు ఇన్ని వసతులు ఉండి యూనివర్సిటీ కి సంబందించి వందల ఎకరాల భూములు ఉండి అన్ని ప్రాంతాల విద్యార్థులకు వసతు ఉండే ప్రాంతాన్ని వదులుకొని హుస్నాబాద్ కు కళాశాలను తరలించడం వెనుక ఎవరి కుట్టలు దాగి ఉన్నాయో కూడ ప్రజలు గమనిస్తున్నారు. శాతవాహన యూనివర్సిటీ క్యాంపస్ ను నిర్వీర్యం చేసే విధంగా ఇలాంటి చర్యలకు పూను కోవడం చాలా శోచనీయం. కావున ఇప్పటికైన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు విషయంలో విద్యార్థులకు న్యాయం చేకూరే విధంగా పునరాలోచన చేసి... శాతవాహన యూనివర్సిటీ ఆవరణలోనే ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసేలా తగిన నిర్ణయాన్ని ప్రకటించి... హుస్నాబాద్ లో ఏర్పాటు చేస్తామన్న ఆలోచనను ఉపసంహరించుకోవాలి. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కి మంచి పేరు ప్రతిష్ఠలు వచ్చేలా ప్రభుత్వం ద్వారా కార్యక్రమాలు చేపట్టాలి. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల తరలింపు విషయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడ ప్రత్యేక చొరవ తీస్కోవాలి. కరీంనగర్ నగర ప్రజలు విద్యార్థుల మనోభావాలను దెబ్బతీయకుండా ఇంజనీరింగ్ కళాశాలను శాతవాహన యూనివర్సిటీ ఆవరణలోనే ఏర్పాటు చేసేలా మంత్రి శ్రీధర్ బాబు పునరాలోచన చేయాలి. కరీంనగర్ నగరంలో ఉన్న ప్రజలు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల పక్షాణ మిమ్మల్ని కోరడం జరుగుతుంది అని తెలిపారు.కరీంనగర్ నగరంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా కరీంనగర్ నగరాన్ని విస్మరించి... ఈ ప్రాంతానికి నష్టం జరిగే కార్యక్రమాలు చెపట్టవద్దు. శాతవాహన యూనివర్సిటీ లో అన్ని రకాల కోర్సులు అందుబాలోకి రావాలని ఈ ప్రాంత విద్యార్థులు, ప్రజల చిరకాల కోరిక. అలాంటిది ఇప్పుడిప్పుడే అందుబాటులోకి వస్తున్న కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించడం మంచి పద్దతి కాదు. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీని అభివృద్ధి చేసి విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాల్సింది పోయి... శాతవాహన యూనివర్సిటీ క్యాంపస్ ను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేయడం చాలా దారుణం. ఇప్పటికైన పునరాలోచన చేసి ప్రభుత్వం నుండి మంజూరు అయిన ఇంజనీరింగ్, లా కళాశాలలను శాతవాహన యూనివర్సిటీని క్యాంపస్ ఆవరణలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు.

## బిఆర్ఎస్ కు ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చిన ఇంకా వాళ్ళ బుద్ధి మారడం లేదు

**- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు వి ఇచ్చిన ఇంకా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ విమర్శించారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కరీంనగర్లో నిర్వహించిన సన్నాహక సమావేశం లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిజెపి పై, కేంద్ర మంత్రి బండి సంజయ్, అయోధ్య రామ మందిర అక్షింతలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రతి సారి హిందువుల మనోబాలు దెబ్బతినేలా వాక్యలు చేయడం బాధాకరమన్నారు.కేటీఆర్ అయోధ్య నుండి వచ్చినవి అక్షింతలు కావు., రేషన్ బియ్యం తెచ్చి అక్షింతల పేరుతో పంచి ప్రజలను మోసం చేశారని వాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల్లో తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బిఆర్ఎస్ నాయకుల తీరు మారడం లేదన్నారు. జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ లేకపోకుండా పోయిందని , అలాంటి పార్టీ నేతలు బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అనవసర వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి గురించి టిఆర్ఎస్ నేతలకు తెలియకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ కుమార్ నాయకత్వం లో చాలా అభివృద్ధి పనులు దిగ్విజయంగా కొనసాగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు తెచ్చిన ఘనత బండి సంజయ్ కుమార్ కె దక్కుతుందన్నారు. పెద్ద ఎత్తున స్మార్ట్ సిటీ నిధులు వందల కోట్లు తెచ్చి కరీంనగర్ నగరాన్ని పూర్తిగా అభివృద్ధి చేసిన ఘనత బండి సంజయ్ కుమార్ కె దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ వందల కోట్ల రూపాయలతో, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై చేపట్టిన నాసిరకం పనులు సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయన్నారు. ఇది మీ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. భారతీయ జనతా పార్టీ ని, నాయకులను చులకన చేసి మాట్లాడం మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ప్రజలంతా ఒక్కటయ్యే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు..

## ఆశా వర్కర్ల అరెస్టును ఖండించిన జేడిఎస్ నేత వాసు

**సూర్య, వీణవంక**

హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమానికి బయలుదేరిన ఆశ కార్యకర్తలని రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు ఎక్కడికి అక్కడ అరెస్టు చేయడాన్ని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్రంగా ఖండించారు. మంగళవారం వీణవంకలో ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల జీతం, ఈఎస్ఐ, పిఎఫ్, రిటైర్డ్ బెనిఫిట్స్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలతో పాటు ఉద్యోగులు నిరసన తెలిపే హక్కులను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆశల పక్షాన వాసు వడ్లూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఐఎన్‌టియుసిఎఫ్ జిల్లా నూతన అధ్యక్షులుగా శ్రీనివాస్

**సూర్య, వీణవంక**

తెలంగాణ రాష్ట్ర (ఐఎన్ టియుసిఎఫ్) అధ్యక్షులు మురారి బుద్దరం, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిర్లపెల్లి రాజులు హైదరాబాద్ కార్మిక సంఘం భవనంలో కార్మిక సమావేశంలో కరీంనగర్ జిల్లా (ఐఎన్ టియుసి) అధ్యక్షులుగా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన కార్మిక సంఘం నాయకులు, వివిధ ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం ద్వారా అసంఘటిత కార్మికులు, సంఘటిత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## బాలల సంరక్షణ కమిటీ విస్తృత సమావేశం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయం లో బాలల పరిరక్షణ మండల కమిటీ సమావేశం నిర్వహించారు 18 సంవత్సర ముల లోపు బాల బాలికల హక్కుల రక్షణ మెరుగైన సంరక్షణ కోసం బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం కేంద్ర రాష్ట్రాలతో సంయుక్తంగా దేశమంతా సమగ్ర బాలల పరిరక్షణ పథకము ప్రారంభించారు ఈ పథకము పరిధిలోకి వచ్చు బాలులు తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు ఇంటి నుండి పారిపోయిన నిరాదరణకు గురవుతున్న పిల్లలు బాల కార్మికులు వీధి బాలలు బాలబాలికల అక్రమ రవాణా నిరోధన, బిక్షగాలుగా మార్చడం కోసం అమ్మడం తరలించడం లైంగిక వేధింపులకు గురవుతున్న బాలలు బాలికలు బాల్య వివాహాలు మత్తు పదార్థాలు మత్తు పానీయాలకు బానిసైన బాలలు మొదలగు బాలబాలికల ఒదరూ ఈ పథకంలోకి వస్తారు కమిటీ బాధ్యతలు విధుల గురించి గురించి మండల స్పెషల్ ఆఫీసర్ కిరణ్ ప్రకాష్ అధ్యక్షతన. సమగ్రంగా చర్చించారు మండల కమిటీ సమావేశానికి ఎంపీడీవో భీమేష్ ఎంఈఓ హేమలత సిడిపిఓ ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమాదేవి, శిరీష చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ తిరుపతి రమేష్ ఏపిఎం , మత పెద్దలు మండల సమైక్య అధ్యక్షురాలు కేజీబీవీ ప్రిన్సిపాల్ మెడికల్ ఆఫీసర్ పోలీస్ అధికారులు హాజరైనారు.

## విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక సేవలో అవగాహనాఉండాలి

**– మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**- జాతీయ సేవా పథకం ప్రారంభోత్సవంలో ఎస్సై బండి రాజేష్**

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి మండలం నవ పేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం వాగేశ్వరి మహిళా డిగ్రీ,పిజి కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంను ఎస్సై బండి రాజేష్ చేతుల మీదుగా మృతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలు భాగస్వామ్యం, జాతీయ సేవా పథకంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటర్లు సమాజంలో ఉన్న మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన లేక తప్పులు చేస్తున్నారని,వాటిపై ఎన్ఎస్ఎస్ ఇవ్వాలంటర్లు అవగాహన కల్పించాలని ఎస్సై పేర్కొన్నారు.విద్యార్థులు నిత్యం ఫోన్ లతో కుస్తీ పడుతూ ఆన్లైన్ గేమ్స్ తో భవిష్యత్తును అందకరం చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం వాలంటీర్లు పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి చెత్త ను తొలగించారు.ఈ కార్యక్రమంలో ప్రణిది ఫౌండేషన్ చైర్మన్ బోయిని వంశి కృష్ణ చిగురుమామిడి మండల్ సెక్రటరీ బదుగు సంపత్,హై స్కూల్ నవాబ్ పేట్ ప్రధానోపాధ్యాయుడు రాజయ్య,ఏనుగల శ్రీనివాస్ రెడ్డి, అపోలో టైర్స్ ఏజెన్సీ ప్రోపైటర్,కుతురు రవీందర్ రెడ్డి,పిఏసియస్ డైరెక్టర్ చిగురుమామిడి వాగేశ్వరి మహిళా డిగ్రీ,పి జి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెన్నోజు రమణాచారి,ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నందగిరి స్వప్న,సీనియర్ అధ్యాపకురాలు సుంక సంగీత,గూల్ల మౌనిక, ఫౌండేషన్ సభ్యులు ప్రశాంత్,హరీష్, తిరుపతి,రాణా ప్రతాప్ సింగ్, నవీన్,సాయి కృష్ణ వాలంటీర్లు గ్రామ యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదకు ఇచ్చే ఇందిరమ్మ గృహానికి విద్యుత్ గతి అడ్డంకి

**-"ఇందిరమ్మ" ఇల్లు కట్టేదెలా....!**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపరిధి రాంనగర్ లో తేలుకుంట్ల కళావతి కి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైయ్యింది. కూలీనాలీ పనిచేసుకునే తేలుకుంట్ల లక్ష్మయ్య కుటుంబం సంతోషంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకుందామని నిర్ణయించుకున్నారు. 30 ఏళ్లుగా అద్దె ఇల్లు వీడుతామనే సంతోషంలో, ఇల్లు కు ముగ్గు పోసుకున్నారు. తీరా పై నుండి 33 కెవి విద్యుత్ లైన్ పోతుంది. గృహం నిర్మించుకోరాదని, విద్యుత్ తీగలు అడ్డుగా మారుతున్నాయని తేలుకుంట్ల కళావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యుత్ తీగలను పక్కకు మరలించాలని ఆమె ప్రాధేయపడుతున్నారు. ఈ విషయంపై మంథని విద్యుత్ శాఖ డిఈ వెగ్గలం ప్రభాకర్ ను వివరణ కోరగా ఎస్టిమేషన్ ప్రకారం విద్యుత్ శాఖకు డబ్బులు చెల్లిస్తే తీగలను మరలిస్తామని తెలిపారు. నిరుపేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణమే కష్టం కాగా, విద్యుత్ తీగలకు మరలింపుకు ఎక్కడ నుంచి నిధులు చెల్లిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో చొరవ చూపి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# రైతాంగంపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు

## - రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలి - బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్**

ఎన్నికలకు ముందు అడ్డగోలు వాగ్దానాలు చేసి ప్రజలను, రైతులను వంచించిన కాంగ్రెస్ పార్టీ రైతుల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావే శంలో ఆయన మాట్లాడుతూ... రుణమాఫీపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పై చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలని, నేటికి జిల్లాలో వేలాది మంది రైతులు రుణమాఫీ కోసం జమిలి ఎన్నికల విధానంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయని, ప్రజా ధనాన్ని వృధా కాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. తరచూ ఎన్నికల వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నా యని, ప్రభుత్వ పాలనకు, సంక్షేమ పథకాల అమలుకు ఎన్నికల కోడ్ అడ్డంకిగా జమిలి ఎన్నికల విధానం దేశానికి కొత్తేమీ కాదని, 1967 సంవత్సరంలోనే వన్ నేషన్, వన్ ఎలక్షన్ లు జరిగాయని అన్నారు. జమిలి ఎన్నికలతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ఇవన్నీ కూడా



ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే జమిలి ఎన్నికల విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి, విస్తృత చర్చ కార్యక్రమాలు చేపట్టడానికి బిజెపి కార్యకర్తలు తగిన కృషి చేయాలన్నారు. దేశ భవిష్యత్తు, అభివృద్ధి కోసం ఎంతో అవసరమైన జమిలి ఎన్నికల విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తుందన్నారు. ప్రజలకు మేలు చేసే ఏ విషయాన్నైనా కాంగ్రెస్ వ్యతిరేకిం చడం అలవాటుగా మార్చుకుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్ల జాతీయ నాయకత్వ బాటలోనే నడుస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, వారి జీవితాలతో చెలగాడమాడుతుందని అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు, అడ్డగోలు వాగ్దానాలతో ప్రజలను నయవంచనకు గురి చేసిందని అన్నారు. అన్నం పెట్టే రైతన్నను కూడా తీవ్రంగా మోసం చేసిందని అన్నారు. రుణమాఫీ పై అనేక ఆంక్షలు, కోర్రిలు, నిబంధనలు పెట్టి రైతాంగాన్ని ఏడిపిస్తుందని అన్నారు. సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు లక్షల పై రుణం ఉన్న వారికి రుణమాఫీ వర్తించదని ప్రకటన చేసిన విషయాన్ని ఆయన ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో అందరికి రుణమాఫీ చేస్తామని, నేడు కొందరికే రుణమాఫీ చేస్తూ రైతులను కాంగ్రెస్ సర్కార్ నట్టేట మోసం చేసిందని అన్నారు. ఈ సమావే శంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, కార్యక్రమ కో ఆర్డినేటర్స్ సబ్బని రమేష్, బొరగాల సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, అంకటి వాసు, యాంసాని శశిధర్, యాళ్ల సంజీవ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, గంట సంపత్, కొలిపాక వెంకటేష్, మునిగంటి నాగరాజు, రాపాక రాజు, భాస్కర్ యాదవ్, వేముల హృతిక్, వెంకటేష్, నీలం రవీందర్, చెతర్ సింగ్, తాళ్లపల్లి దేవేంద్ర, సబ్బని మాధవి, మొలుగూరి అపర్ణ, కొలిపాక అజయ్ తదితరులు పాల్గొన్నారు.

---

### ఉత్సాహంగా ఉల్లాసంగా

# అల్ఫోర్స్ హై స్కూల్ "బ్లాసూమ్" వార్షికోత్సవ సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు నైతిక విలువల పట్ల అవగాహన పెంపొందించాలని తద్వారా సమాజంలో సముచిత స్థానాన్ని పొందుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కరీంనగర్ లోని కిసాన్ నగర్ లో ప్రవేట్ మందిరంలో "బ్లాసూమ్" పేరుతో నిర్వహించి నటువంటి అల్ఫోర్స్ హై స్కూల్ (కిసాన్ నగర్) పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రారంభానికి ముందు





వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా తల్లిదండ్రులను నిర్దేశించినటువంటి లక్ష్యాలను చేరుకొని సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచిస్తూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలో నేర్చుకున్నటు వంటి విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తూ విషయాలలో పట్టు సాధించి సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. ఈ క్రమంలో విద్యార్థులు మరింత దృష్టి సారింప చేసి, మార్పులు అనుగుణంగా వ్యవహరిస్తూ అగ్రభాగాన ప్రముఖంగా నిలవాలని కోరారు. పలు దేశాలైన ఆస్ట్రేలియా, కెనడా, అమెరికాలో విద్యార్థుల సమయాన్ని సద్విని యోగం చేసుకుంటారని మరియు ఎప్పుడు కూడా దేశం అభివృద్ధి చెందాలనే తపనతో ఉంటారని, ప్రతి విద్యార్థి కూడా వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనడమే కాకుండా విజయం సాధించాలని మరి లక్ష్యాలను నెరవేర్చు కోవాలని చెప్పారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను ఎప్పటికప్పుడు ఉత్సాహపరుస్తూ ముందుకు సాగాలని కోరారు. వేడుకలలో భాగంగా ఫలు పోటీ పరీక్షలలో నిలిచినటువంటి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రద్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆలోచింపచేసాయి మరియు సబికులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# బాల్య వివాహాల కట్టడికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**సూర్య, హుజురాబాద్**



సమాజంలో అవగాహన లేకుండా జరుగుతున్న బాల్య వివాహాల కట్టడికి ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం హుజురాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల బాలల పరిరక్షణ కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటి బాధ్యులు మాట్లాడుతూ 18 సంవత్సరముల లోపు బాల, బాలికల హక్కుల రక్షణ, మెరుగైన సంరక్షణ కోసం బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం కేంద్ర రాష్ట్రాలతో సంయుక్తంగా దేశమంతా సమగ్ర బాలల పరిరక్షణ పథకమును ప్రారంభించారని అన్నారు. ఈ పథకము పరిధిలోకి వచ్చు బాలులు తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, ఇంటి నుండి పారిపోయిన నిరాదరణకు గురవుతున్న పిల్లలు, బాల కార్మికులు, వీధి బాలలు, బాలబాలికల అక్రమ రవాణా, బిక్షగాలుగా మార్చడం కోసం అమ్మడం, తరలించడం లైంగిక వేధింపులకు గురవుతున్న బాలలు, బాలికలు, బాల్యవివాహాలు, మత్తు పదార్థాలు, మత్తు పానీయాలకు బానిసైన బాలలు, మొదలగు బాలబాలికలందరూ ఈ పథకం లోకి వస్తారని అన్నారు. 18 సంవత్సరాలు పూర్తికాని వారికి బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలు తెలియజేయాలని అన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన, ప్రయత్నం చేసిన గాని చట్టపరమైన చర్యలు ఉంటాయన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. దాని వల్ల బాల్యవివాహాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ కె. కనకయ్య, ఎంపిడివో తూర్పాటి సునీత, సిడిపిఓ సుగుణ, మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య, ఎంఈవో బి. శ్రీనివాస్, ఎంపివో సాగి సతీష్ కుమార్, ఏపిఎం తిరుపతి, ఏఎస్ఐ సిహెచ్ కమల, మండల సమైక్య అధ్యక్షురాలు సుజాత, హెల్త్ హెచ్ఈఓ విజేందర్ రెడ్డి, మైనార్టీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజశ్రీ, శిరీష, పద్మ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి తిరుపతి, సోషల్ వర్కర్ రమేష్, పారా లీగల్ సరిత, మత పెద్దలు మహేష్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా 'జక్కుల'

**సూర్య-గోదావరిఖని**



భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా సీనియర్ నాయకులు జక్కుల నరహరిని నియమిస్తూ మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తనపై ఉన్న నమ్మకం, విశ్వాసంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడమే కాకుండా, జిల్లాలో పార్టీ బలోపేతానికి మరింతగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి, కాసిపేట లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంత గౌడ్, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి తో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా జక్కుల నరహరి భారతీయ జనతా పార్టీలో క్రియాశీలంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. 1994లో బిజెపిలో లో చేరిన ఆయన మొదటగా బీజేవైఎం 10వ వార్డు ప్రధాన కార్యదర్శిగా, 1998లో బీజేవైఎం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, 2001లో దళిత మోర్చా మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా, 2004లో బీజేవైఎం మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా, 2008లో బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా 2012లో రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిగా, 2014లో రెండవసారి రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిగా, 2016 లో భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా అధికార ప్రతినిధిగా, 2017లో జిల్లా కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి తన వంతు కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా నిర్వహించారు. అలాగే 2014 ఎన్నికల్లో మంథని ముత్తారం మండలం ఇంచార్జ్ గా తర్వాత 2019 ఎన్నికలలో కూడా మంథని ముత్తారం మండలంలో పనిచేయడం జరిగింది. 2024లో ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ గా, ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పార్టీ సభ్యత్వ నమోదులో పెద్దపెల్లి జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జ్గా సమర్థవంతంగా తన బాధ్యతలో నిర్వహించారు. బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా జక్కుల నరహరి ఎన్నిక పట్ల ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు వేర్వేరు ప్రకటనల్లో వర్షం వ్యక్తం చేశారు.

### ఉద్యోగులు వేసవి కాలంలో

# తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య అధికారిణి డాక్టర్ పద్మ అన్నారు. ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ వారు ఆర్జీ-1 అడిషనల్ ఏరియా హాస్పిటల్ పర్యవేక్షణలో వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల పైన వకీల్ పల్లి గని ఉద్యోగులకు ఆరోగ్య అధికారిణి డాక్టర్ పద్మ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవికాలంలో ఎండలోకి వెళ్లినప్పుడు లేత రంగు దుస్తులు, తలకు టోపీ లేదా తలపాగా ధరించాలని, వడదెబ్బ తగిలినప్పుడు తలనొప్పి, తల తిరగడం, వాంతులు కావడం, నీరసం, ఒళ్ళు నొప్పులు, కండరాల నొప్పులు వంటి లక్షణాల ఉంటాయి. వడదెబ్బ తీవ్రమైతే స్పృహ కోల్పోయి అపస్మారక స్థితికి గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని నీడ ఉన్న ప్రదేశానికి తరలించి అతని శరీరానికి గాలి తగిలేలా చూడాలన్నారు. అతను స్పృహలో ఉంటే ఓఆర్ఎస్ ద్రవం లేదా నిమ్మరసం లేదా మజ్జిగని కొద్దికొద్దిగా తాగించాలని, వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని అన్నారు. వేసవికాలంలో నీళ్లు ఎక్కువగా తాగాలని, పుచ్చకాయ, కీర దోసకాయ, వంటివి తినాలని, తరచు నిమ్మరసం లేదా మజ్జిగ లేదా కొబ్బరినీళ్లు తాగాలని సూచించారు. మద్యపానం, శీతల పానీయాలు, మాంసం, వేపుడు వంటలు తీసుకోకూడదని ఆరోగ్య అధికారిణి డాక్టర్ పద్మ తెలిపారు. ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమములో అఫిషియేటింగ్ మేనేజర్ తిరుపతి, గని రక్షణ అధికారి రామ్ కుమార్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, ఫిట్ సెక్రటరీ రాజు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సిరి వెలుగుల నలిమెల జూకంటిల సాహిత్య సదస్సు

**సూర్య సిరిసిల్ల టౌన్**

పదాల అధ్యయనం నలిమెల భాస్కర్ ది, పరిసరాల అధ్యయనం జూకంటి జగన్నాథం దని డాక్టర్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ అన్నారు. సిరిసిల్ల అగ్రహారం డిగ్రీ కళాశాలలో భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యం తో మానేరు రచయితల సంఘం సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. విశిష్ట అతిథులుగా డాక్టర్ కల్వకుంట రామకృష్ణ,గౌరవ అతిథులుగా కవి అన్నవరం దేవేందర్,టి.వి.నారాయణ, ఎం.నారాయణ శర్మ,నలిమెల భాస్కర్,జూకంటి జగన్నాథంలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని



ప్రిన్సిపాల్ టి.శంకర్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు డాక్టర్ నలిమెల భాస్కర్,జూకంటి జగన్నాథంల సాహిత్య సమాలోచనలో భాగంగా జాతీయ సదస్సులు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పదాల మూలాలను విడమరిచి చెప్పగల అధ్యయన శీలి నలిమెల భాస్కర్ అయితే ప్రపంచ దేశాల పరిణామాల గ్లోబలైజేషన్ జూకంటి జగన్నాథంమని గత 15 సంవత్సరాల క్రితమే రాశారని అన్నారు. మొదటి సదస్సు కన్వీనర్ డాక్టర్ కటుకం శారద సదస్సు లక్ష్యాన్ని పరిచయం చేయగా మారసం వ్యవస్థాపకుడు డాక్టర్ పత్తిపాక మోహన్ కీలకోపన్యాసం చేశారు. ఈ సదస్సులో భాగంగా డాక్టర్ నలిమెల జూకంటి దంపతులను గజమాలతో సత్కరించారు. యువకవి దూడం గణేష్ రచించిన మాయమైన మాయమైన మనిషి కవిత పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్,డాక్టర్ వెల్దండి శ్రీధర్,ఎం నారాయణ శర్మ,డాక్టర్ మట్ట సంపత్



కుమార్ రెడ్డి, డాక్టర్ మారోజు దేవేంద్ర,బూర్ల వెంకటేశ్వర్లు,శైలజ, ఎర్రోజు వెంకటేశ్వర్లు,బుర్ల చంద్రశేఖర్,వడ్డేపల్లి సంధ్య,ఆర్ మహేందర్ రెడ్డి,ఈశ్వరయ్యలు పత్ర సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో మానేరు రచయితల సంఘం కన్వీనర్లు డాక్టర్ రొండి అర్జున్, మడూరి అనిత,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లావణ్య, ఎలగొండ రవి,ఆడెపు లక్ష్మణ్,మడూరి అనిత, సౌమ్య,వడ్డేపల్లి సంధ్య,బూర దేవానందం, అంకారపు రవి,కళాశాల ఉపన్యాసకులు, విద్యార్థిని,విద్యార్థులు,కవులు,రచయితలు పాల్గొన్నారు.



## ఏకలవ్య పాఠశాలను సందర్శించిన వీర్నపల్లి ఎంపీపీఎస్ విద్యార్థులు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కోనారావుపేట మండలం మర్రిమడ్ల ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలను ఈ రోజు సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉదయలక్ష్మి మాట్లాడుతూ.. ఈ సందర్శన విద్యార్థులలో పరస్పర అవగాహన, స్నేహ భావాలను పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులు వివిధ సంస్కృతుల విద్యా విధానాలను, జ్ఞానాన్ని మెరుగుపరచడానికి ఇది సహాయపడుతుందన్నారు

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**సూర్య కరీంనగర్ టౌన్**

గవర్నమెంట్ హాస్పిటల్ కరీంనగర్ లో స్వతంత్రసమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ గాలిపెల్లి కుమార్ కరీంనగర్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిఫా కరీంనగర్ కార్పొరేటర్ శ్రీనివాస్ సామాజిక వేత్త పురుమల్ల శ్రీనివాస్ హాజరై వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం " గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు,6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. యాదవ రాజు మాట్లాడుతూ బ్లడ్ క్యాంపు ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్ అండ్ మోటివేషన్ కరీంనగర్ సమాజ సేవకులు పోలీస్ గాలిపెల్లి కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 37 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి ప్రభు, ఫాహాద్, మంథని సూరి, గాలి శ్రీను, గసికంటి గణేష్, కందుకూరి శివ, గుమ్మడి మధు, రుద్రరా%శీ% వినయ్, ఎల్కటూరి మహేష్ బాబు, గట్టు ప్రశాంత్, నాగరాజు, కరుణాకర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పెద్ద సంఖ్య లో రక్తదాతలు పాల్గొన్నారు.




## విద్యుత్ డిమాండ్ అంచనా మేరకు ప్రణాళిక బద్ధంగా అంచనాలు సిద్ధం

**- కరీంనగర్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వేసవి కాల డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని, పెరగబోయే డిమాండ్ అంచనా మేరకు ప్రణాళిక బద్ధంగా అంచనాలు సిద్ధం చేసి సమయా నుగుణంగా తగిన మంజూరును తీసుకుని, కొత్తగా 33/11 సబ్ స్టేషన్ లలోని పవర్ ట్రాన్స్ఫార్మర్ల (PTR) కొత్తగా 7no.s అదనంగా, 8no.s PTR సామర్థ్యాన్ని పెంచామని కరీంనగర్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు తెలిపారు .మెరుగైన , నాణ్యమైన, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించడానికి 33 KV ఇంటర్ లింకింగ్ లైన్స్ వ్యవస్థను పటిష్టపరిస్తూ ప్రతి ఒక్క 33/11 KV సబ్ స్టేషన్ కు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యా మ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధ రించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు . కొత్తగా ఇంటర్ లింక్ లైన్ లు ఏడు పూర్తి చేశామని , మరిన్ని 32no.s లైన్ లు చేపడుతున్నామని చెప్పారు. గడచిన సంవత్సర కాలంగా గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మల(DTR)పై లోడ్ భారం ఎంత ఉందో టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకొని అందుకు అనుగుణంగా ఇప్పటి వరకు కొత్తగా 224 no.s ట్రాన్స్ఫార్మర్లు అమర్చడం జరుగు తుందని , లోడ్ మేరకు 262 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతునా న్నమన్నారు. మున్సిపాలిటీ టౌన్ లలో విద్యుత్ అంతరాయాలు సంభవించి నప్పుడు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించడానికి రింగ్ మెయిన్స్ వ్యవస్థను పటిష్ట పరుస్తూ, 11 ఫీడర్లకు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరి ంచారు. వివిధ నిర్దిష్టమైన కార్యాచరణ ద్వారా, వేసవిలో వినియో గదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన, విద్యుత్ సరఫరా అందిం చడానికి నిబద్ధతతో , TGNPDCL లోని ప్రతి ఒక్క ఉద్యోగి కంకణ బద్ధులై పని చేస్తున్నామని పేర్కొన్నారు .

## న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా విధులు బహిష్కరించి న్యాయవాదులు,

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రంగా రెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న ఇజ్రాయిల్ అనే న్యాయవాది పై దస్తగిరి అనే నిందితుడు తన పై కేసు పెట్టించాడని కక్షపెంచుకొని కత్తితో దాడి చేసి హత్య చేసినందుకు న్యాయవాది హత్య నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల పై దాడులు తరచూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, న్యాయం చేస్తున్న న్యాయవాదులకే రక్ష లేకుండా పోయిందని, వెంటనే ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రఘువీర్, కటకం రాజేందర్, బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు కొరివి వేణుగోపాల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఏసీపీకి బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దేశ ప్రజలకు సేవ చేసేది ఏమీ లేక చిల్లర మల్లర మాటలతోనే కాలయాపనచేసి.. పదవీకాలం వెళ్ళదీసేటట్టు ఉన్నాడని మాజీ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళ వారం నగరంలోని కరీంనగర్ పట్టణ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఏసీపీకి బండి సంజయ్ కుమార్ పైన బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొన్నాళ్లు మతం పేరు మీద రాజకీయం చేశాడని, ప్రస్తుతం ఒక అడుగు ముందుకేసి తెలంగాణ ప్రధాత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నిలిపిన కెసిఆర్ ను దొంగ నోట్లు ముద్రించాడని చేసిన ఆరోపణను ఖండిస్తూ.. బండి సంజయ్ కుమార్ పైన పైన పట్టణ ఏసిపి కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బండి సంజయ్ కుమార్, ఇలాంటి చిల్లర మల్లర మాటలతో కరీంనగర్ ప్రతిష్టను దిగజారుస్తున్నారని అన్నారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా ఉండి ఇలాంటి వాక్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే కరీంనగర్ ప్రజలు మిమ్మల్ని తిరస్కరిస్తారని, కార్పొరేటర్ గా కూడా గెలవకుండా చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్ తో పాటు, బీ ఆర్ ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జి చుక్క శ్రీనివాస్ , నగర %దీ=వాం% అధ్యక్షులు బొంకూరి మోహన్, నియోజక వర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, ఆరే రవి గౌడ్, వోడ్నాల రాజు , అఫ్రోజ్, సందీప్ వర్మ , కిరణ్ గౌడ్, అజయ్, సోహెల్, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మోటర్ల వైరు చోరీ

**- రైతులకు నష్టం చేస్తున్న దుండగులు**

**సూర్య గంగాధర 03**

గంగాధర మండలంలోని చెర్లపల్లి ఆర్ గ్రామంలోని వరుద కాలువ వద్ద వ్యవసాయ పొలాలకు సంబంధించిన విద్యుత్ మోటార్ల వైరును గుర్తు తెలియని దుండగులు సోమవారం అపహరించుకుపోయారు. అర్ధరాత్రి వేళ వరుద కాలువ వద్ద ఎవరూ లేకపోవడాన్ని గమనించిన దొంగలు కాపర్ వైర్ ను కట్ చెసి చోరీ చేసినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కరెంట్ డబ్బలు ధ్వంసం చెసి ఫ్యూజ్ లు పగులగొట్టారని రైతులు తెలిపారు. గతంలో కూడా ఇలాంటి చోరీ ఘటనలు జరిగాయని, పోలీసులు స్పందించి దొంగలను పట్టుకోవాలని కోరుతున్నారు. ఈ తంతు మండలం లో వరద కాలువ కు అనుకోని ఉన్న రైతులకు ఇలాగే కొనసాగడం విశేషం. దుండగులను పట్టుకోవాలని గ్రామాల రైతులు కోరుతున్నారు.

## మూడ పెల్లిలో పోలీస్ మీకోసం

**సూర్య చందుర్తి.**

చందుర్తి మండలం మూడపెల్లి గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆదేశానుసారం చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు మంగళవారం రోజున పోలీస్ నీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య లు మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫోన్ కాల్స్ ని గాని మెసేజ్లు గాని నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు, అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ సందర్భంగా అన్నారు యువత చదువు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యాలను ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించి ప్రాణహాని తెచ్చుకోవద్దని గంజాయిని సేవించిన విక్రయించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని యువత సన్మార్గంలో ఉండి మంచి జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా అన్నారు. మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపరాదని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, అన్ని ధ్రువపత్రాలు కలిగి రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆకాంక్షలు నెరవేర్చకుంటే నిరసన తప్పదు

## - టీజీఇజెఎంసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల సాధనకు తక్షణం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పట్ల ఉదాసీనత పనికిరాదని టీటీజేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక టీఎన్జీఎస్ భవన్లో జరిగిన టీజిఇజేఏసీ జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం టీజిఇజేఏసీ సెక్రెటరీ జనరల్ గా మడిపల్లి కాలి చరణ్, కో చైర్మన్లుగా ఐలేని కరుణాకర్ రెడ్డి, కట్ట రవీంద్ర చారి, తూముల తిరుపతి, పెద్ది విజయ్, ముల్కల కుమార్, శశిధర్ శర్మ, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కోట రామస్వామి, మోసం అంజయ్య, పెండ్యాల కేశవరెడ్డి, ఖాజా మన్సూర్ అలీ, వంగ వెంకటేశ్వర్లు, పరుశురాముల గౌడ్, కోశాధికారిగా సంగెం లక్ష్మణరావు, అదనపు ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి, డాక్టర్ అరవింద్ రెడ్డి, ప్రవీణ్ రావు, వెంకన్న, రాజశేఖర్ రెడ్డి, అభినవ్, సురేందర్ రెడ్డి, రాజిరెడ్డి, అజయ్, గజన్ లాల్ ,గురు ప్రసాద్, నారాయణరెడ్డి, రాజమహేందర్ రెడ్డి పులి నగేష్ గౌడ్, మహిళా విభాగం చైర్మన్గా శారద, సెక్రటరీ జనరల్గా ఎం. వీణ మహిళ బాధ్యులుగా సునీత, విజయలక్ష్మి, స్వరూప, భాగ్యలక్ష్మి, భూపేందర్ కౌర్ తదితరులు ఎంపిక య్యారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఐక్య ఉద్యమం ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడికి తక్షణ కార్యచరణ ప్రారంభించాలని హక్కుల సాధనకై ఉద్యమించాల్సిన పరిస్థితిలు తలెత్తాయని అన్నారు.ఆర్థిక ఇతర ఆర్థికపరమైన అంశాలపై రాష్ట్ర జేఏసీ ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించిందని తక్షణం విధానపరమైన నిర్ణయం తీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయ పెంచిన ఆకాంక్ష లను నెరవేర్చాలని వారి పేర్కొన్నారు గత సంవత్సరం నరకాలంగా ఎంతో ఓపికతో ఉద్యోగులు ఎదురు చూశారని ప్రభుత్వాలు స్పందించకుంటే తీవ్రమైన నిరసనను ఉద్యమ తీవ్రతను ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహస్వామి కిరణ్ కుమార్ రాజేష్ భరద్వాజ్ హర్మిందర్ సుమంత్ రావు నారాయణ కరుణాకర్ నరసయ్య ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యులు పిఆర్టియు,టిఆర్టియు యుటిఎఫ్ పెన్షనర్లు, ఇతర సంఘ నాయకు లందరూ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు రోజుల ముందుగానే... 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధింపు

## - రికార్డు సృష్టించిన ఆర్జీ-3 ఉద్యోగులు - అభినందనలు తెలిపిన జీఎం నరేంద్ర సుధాకర రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ 2024-25 వ ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం రామగుండం-3 ఏరియా కు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఉద్యోగులు మంగళవారం తెల్లవారుజామున సాధించారు. 100 శాతం అనగా 62.503 లక్షల టన్నుల బొగ్గును ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి 7 రోజుల ముందుగానే ఉత్పత్తి సాధించి రికార్డు సృష్టించారు. ఏప్రిల్-2024 నుండి మార్చి-2025 నెలాఖరు వరకు ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని నిర్ణయించగా ముందుగానే ఈ లక్ష్యాలను సాధించడానికి ఓసీపీ-1, ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఉద్యోగులు కృషి చేశారని జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఓసీపీ-1 ప్రాజెక్టులో 35 లక్షల టన్నులకు, ఇప్పటికే 33.18 లక్షల టన్నులు, ఓసీపీ-2 ప్రాజెక్టులో 27.5 లక్షలకు, 29.32 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారు. ఓవర్ బర్డెన్(మట్టి) విషయంలో ఆర్జీ-3 డివిజన్ లో 500.90 లక్షల క్యూబిక్ మీటర్ల కు, 380.34 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తీశారు. ఓసీపీ-1 ప్రాజెక్టులో 197.20 లక్షల క్యూబిక్ మీటర్లకు 152.82 లక్షల క్యూబిక్ మీటర్లు, ఓసీపీ-2 ప్రాజెక్టులో 303.70 లక్షల క్యూబిక్ మీటర్లకు 227.52 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తీశారు. ఓసీపీ-1 సీ. హెచ్.పి, సైలో ద్వారా 88 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉండగా, ఇప్పటికే 76.28 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేశారు. ఓసీపీ-1 లో 12 క్యూబిక్ మీటర్ల షావాల్ ఒకటి, 11 క్యూబిక్ మీటర్ల షావల్ లు రెండు, ఐదు క్యూబిక్ మీటర్ల షావల్ నాలుగు, వంద టన్నుల డంపర్ లు 27, 60 టన్నుల డంపర్లు 12 ఉన్నాయి. ఓసీపీ-2 లో 12 క్యూబిక్ మీటర్ల షావాల్ లు మూడు, 15 క్యూబిక్ మీటర్ల షావల్ లు నాలుగు, వంద టన్నుల డంపర్ లు 37, 60 టన్నుల డంపర్లు 60 ఉన్నాయి. భారీ యంత్రాల సహాయంతో ఈ ఉత్పత్తిని సాధించారు. ఉత్పత్తి సాధనకు సహకరించిన ప్రతి అధికారికి ఉద్యోగికి జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ ఆఫీసర్ లు జంగేటి రాజశేఖర్, చిట్టా. వెంకట రమణ,ఎస్.ఓ.టూ.జీఎం గుంజపడుగు రఘుపతి, ఈఅండ్ఎం ఏ.జీ.ఎం వై.వి.శేఖర్ బాబు,మేనేజర్ కేవీ రామారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ లు ఉదయ్ భాస్కర్, ఎమ్.వి.ఎన్.ఏ చంద్ర శేఖర్,ఏజిఎం లు పోకిరి శ్రీనివాస్( ఫైనాన్స్),కాలేపు చంద్రశేఖర్(ఐ.ఈ.డీ),కలవేన ఐలయ్య (ఎస్టేట్),బి.రాజేంద్ర కుమార్(సివిల్) ఏరియా సేఫ్టీ ఆఫీసర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ లు అభినందనలు తెలిపారు.

**సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి సాధన**

**- జీఎం నరేంద్ర సుధాకర రావు**

ఆర్జీ-3 డివిజన్ లో సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి సాధన జరిగింది. సింగరేణి సంస్థకు అద్భుతమైన నాయకత్వం అందించడమే కాకుండా, క్షేత్ర స్థాయి పర్యటనలతో ఉద్యోగులందరిలో చైతన్యం కలిగిస్తూ, ప్రోత్సాహాన్ని నింపుతూ చక్కని మార్గదర్శకత్వం అందిస్తున్న సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్న డైరెక్టర్ (ఇ & ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్స్ అండ్ పా) కొప్పుల వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే సంస్థలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు, కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, పాత్రికేయులకు కూడా కృతజ్ఞతలు. ఈ లక్ష్య సాధనలో ఎప్పటికప్పుడు తగిన సహాయ సహకారాలను అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# మట్టి టిప్పర్లు నిలిపివేత...

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రాత్రి వేళ తరలిస్తున్న చెరువు మట్టి టిప్పర్లను తహశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది నిలిపి వేశారు. చెరువు నుండి మట్టి ని గత ఏడాది తీసి కుప్పగా పోశారు. కాని ఇప్పుడు ఇటుక బట్టిలకు రాత్రి వేళ ఎందుకు తరలిస్తున్నారని భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ప్రభుత్వంకు ఎంత రాయల్టీ చెల్లించారు, తీసుకున్న అనుమతి ఎంత? పరిమితికి మించి తీశారా? అధికారులు లెక్క తీయాల్సి ఉంది.

# 28న అగ్రహారం హనుమాన్ ఆలయ హుండీల లెక్కింపు

**సూర్య, వేములవాడ**

వేములవాడ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపును మార్చి 28వ రోజున 10-00 గంటలకు నిర్వహించనున్నట్లు కార్య నిర్వహానాధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజన్న సేవలో పెద్దాపురం ఎమ్మెల్యే చిన్న రాజప్ప

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని (ఆంధ్రప్రదేశ్) పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చ కులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అర్చక స్వాములు వేద పండితులు ముందుగా స్వాగతం పలికారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంతాచార్యులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# పి.హెచ్.సిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**సూర్య తంగళ్లపల్లి**

జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించి అన్ని కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు.

# పేదలు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు, భూమి పట్టాలు ఇవ్వాలి

## - సంపన్న వర్గాల అభ్యున్నతి కోసమే పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**సూర్య-గోదావరిఖని:**



నిరుపేద ప్రజలు ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లతో పాటు వారు నివసిస్తున్న ఆ ఇండ్లకు సంబంధించిన భూమి పట్టాలు ఇవ్వాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహా ధర్నా కార్యక్రమం చేపట్టింది. ఈ మహా ధర్నా కార్యక్రమానికి ముందుగా స్థానిక ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ వద్ద జాన్ వెస్లీకి ప్రజలు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి జాన్ వెస్లీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని, కానీ నిరుపేద ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు పథకం తప్ప ఇంకేవి అమలు చేయలేదని, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో కూడా రైతాంగాన్ని, విద్యను, వైద్యాన్ని, కార్మిక రంగాన్ని విస్మరించడం బాధాకరమని అన్నారు.కేంద్ర బడ్జెట్ లో కూడా పేదలకు ఒరిగింది ఏమీ లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సంపన్నుల కోసం పని చేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో పేద, ధనిక అంతరాలు పెరిగిపోతున్నాయని దీనికి కారణం పాలకులేనని విమర్శించారు. ధనిక, పేద అంతరాలు పెరగకుండా అందరూ సమానంగా ఉండేలా పోరాడాలని పిలుపునిచ్చారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఎం ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం భూపోరాటం చేసి 4 కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు ఆరువందల మందికి ఇండ్ల స్థలాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. నిరుపేద ప్రజలు కష్టపడి కట్టుకున్న ఇండ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీ ప్రకారం పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలు నివసిస్తున్న కాలనీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాధికారులను కోరారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ పార్టీ శ్రేణులు ఇస్తున్న వినతి పత్రాలకు కనీస స్పందన లేకపోవడం పట్ల జాన్ వెస్లీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైన్ లు, మంచినీటి సౌకర్యం లాంటి కనీస సౌకర్యాలు ప్రజలకు కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా సింగరేణి, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు, దీంతోపాటు బిల్డింగ్, ట్రాన్స్ పోర్ట్, హమాలీ తదితర అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే దీర్ఘకాలిక పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సిపిఎం నాయకురాలు మహేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బొజ్జ బిక్షమయ్య, భూపాల్, జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఎ.ముత్యం రావు, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు సారయ్య, శ్రీనివాస్, శంకర్, బిక్షపతి, శైలజ, గణేశ్,జ్యోతి, రవీందర్, అశోక్, నాయకులు నాగమణి, ఉపేందర్, సంజీవ్, లక్ష్మారెడ్డి, నాగలక్ష్మి తదితరులతో పాటు సుమారు ఐదువందల మంది ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మండలంలోని కిచ్చన్నపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధి లోని అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ తాండూర్ సొసైటీ మహాజనసభలో రైతులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మంగళవారం మండలంలోని తాండూర్ కిచ్చన్న పేట్ సొసైటీ లో సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి అధ్యక్షతన మహాజన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీ వార్షిక నివేదికను సొసైటీ కార్యదర్శి చంద్ర మురళి చదివి వినిపించారు. తాండూర్ కిచ్చన్నపేట సొసైటీ పరిధి లోని తాండూర్, జలాల్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేయనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ పరిధిలో నుండి తొలగించి ఐకెపి సంస్థ ద్వారా ధాన్యం కొనుగోలు చేసేలా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని తెలియడంతో రైతులు అసహనం వ్యక్తం చేశారు. సొసైటీలో ఈ వార్షికోత్సవ సంవత్సరంలో అన్ని ఖర్చులు పోను 59 లక్షల 83వేల రూపాయల బ్యాంక్ నిలువలు ఉన్నాయని సీఈఓ చంద్ర మురళి తెలిపారు.